నవతెలంగాణ

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శుక్రవారం | 29 డిసెంబర్ 2023 | www.navatelangana.com

సిద్దిపేటలో ఏఐటీయూసీ విజయోత్సవ ర్యాలీ

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



సిద్దిపేట పట్టణంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిష్టపురం లక్ష్మణ్ ఆధ్వర్యంలో గురువారం విజయోత్సవ ర్యాలీ నిర్యాహించారు. గాంధీ విగ్రహం, పాత బస్టాండ్ ఇంటిగ్రేడు మార్కెట్ దగ్గర టపాసులు కాల్చి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం మాట్లాడుతూ సింగరేణి బొగ్గు గనులలో ఏఐటీయూసీ కార్మిక సంఘం విజయానికి కృషి చేసిన కార్మికులకు, నాయకులకు, అన్ని విభాగాల డిపార్ట్మెంట్ సూపరివైజర్లకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపాధ్యక్షులు పిట్ల మల్లేశం చంద్రం సహాయ కార్యదర్శి బెక్కటి సంపత్ తావుసూపల్లి భిక్షపతి జిల్లా నాయకులు ఐలయ్య రాజు శ్రీను భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖర్చుల వివరాలు తెలపాలి

అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ సిద్దిపేట కలెక్టరేట్



రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థుల ఖర్చుల వివరాలు జనవరి 2వ తేదీ వరకు సమర్పించాలని అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సాధారణ ఎన్నికలలో భాగంగా పోటీ చేసిన అభ్యర్థులు ప్రతిరోజు నిర్వహించిన అకౌంట్ రిజిస్టర్స్, క్యాష్ రిజిస్టర్స్, బ్యాంక్ రిజిస్టర్స్ సమగ్ర వివరాలను నియోజకవర్గాల వారీగా సమీక్షించారు. సమావేశంలో ఎలక్షన్ ఎక్స్పెండిచర్ నోడల్ ఆఫీసర్ శ్రీ. ఎస్. సందీప్ కుమార్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంచాలి

సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతిమేల మాణిక్

నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్



నారాయణఖేడ్ నియోజకవర్గంలో పత్తి కొనుగోలు కేంద్రాలను రైతులకు అందుబాటులో ఉంచాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా పత్తి కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, ఖేడ్ ఏరియా కమిటీ కార్యదర్శి అతిమేల మాణిక్ డిమాండ్ చేశారు. నారాయణఖేడ్ నియోజకవర్గం నాగల్ గిద్ద మండలం పూసల్పాడు వద్దగల పత్తి కొనుగోలు కేంద్రంలో మూడు రోజులుగా కొనుగోలు నిలిపివేయడంతో రైతు ఆందోళన చేశారని, రైతుల ఆందోళనకు సీపీఎం సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని చెప్పారు. అధికారులు నిర్లక్ష్యంతోనే రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నారాయణఖేడ్ ప్రాంతంలో రైతులు పత్తి పంటను అధికంగా పండిస్తున్నారని తెలిపారు. ప్రైవేట్ కాటన్ మిల్లు కంపెనీలకు సీసీఐ అధికారులు వంత పాడుతూ రైతులను మోసం చేస్తున్నారన్నారు. పత్తిని కొనుగోలు చేయాలని అధికారులను డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

దేశ విద్యారంగ పరిరక్షణకు 12న చలో పార్లమెంట్

నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్



కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానాన్ని చేయాలని నారాయణఖేడ్ పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద జనవరి 12న చలో పార్లమెంట్ వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ దేశంలో విద్యారంగ పరిరక్షణకు విద్యారంగాన్ని కాపాడాలని, నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అందరికీ విద్య ఉపాధి కల్పించాలని, జాతీయ స్థాయి మెడికల్ టెస్ట్ నీట్ రద్దు చేయాలని కోరుతూ జనవరి 12న దేశవ్యాప్తంగా 16 విద్యార్థి సంఘాలను కలుపుకొని చలో పార్లమెంట్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సతీష్ డివిజన్ నాయకులు పవన్ అశోక్ రాజేష్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు విక్రయిస్తున్న గణేష్ మీసేవా కేంద్రంపై కేసు

నవ తెలంగాణ - పటాన్ చెరు

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో కొందరు చేతివాటం ప్రదర్శిస్తున్నారు. ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకున్న ఓ మీసేవ నిర్వాహకుడు ఉచిత దరఖాస్తు ఫారాన్ని డబ్బులకు విక్రయిస్తున్నాడు. గుర్తించిన పటాన్ చెరు పోలీసులు మీసేవ నిర్వాహకుడిపై కేసు నమోదు చేశారు. ప్రభుత్వం నుంచి అందించే ఉచిత దరఖాస్తులను పట్టణంలోని ఎంజి రోడ్డులో గల గణేష్ మీ సేవ కేంద్రం నిర్వాహకుడు గొల్ల నరేష్ గురువారం ప్రజల అవసరాలను ఆసరుగా చేసుకుని రూ.20 చొప్పున విక్రయిస్తున్నాడు. విషయం తెలుసుకున్న జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ మధు పటాన్చెరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఎస్సై వెంకట్ రెడ్డి మీసేవా నిర్వాహకుడిపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

పాములకు నిలయంగా కళాశాల

నవతెలంగాణ - చిన్నకోడూరు



చిన్నకోడూరు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పాముల సంచారంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురౌతున్నారని భారత విద్యార్థి ఫెడరేషన్ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు కొండం సంజీవ్ కుమార్ అన్నారు. పిచ్చి చెట్లు విపరీతంగా పెరిగి ఎప్పుడు ఎక్కడ నుండి పాము వస్తుందో అని విద్యార్థులు కళాశాలకు వెళ్ళాలంటేనే జంకుతున్నారన్నారు. వెంటనే అధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు ఉపేందర్, మండల కార్యదర్శి తనుష్, మండల ఉపాధ్యక్షులు భాను, సహాయ కార్యదర్శులు శివ, రాకేష్ పాల్గొన్నారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

ఎమ్మెల్యే హరీశ్ రావు

నవ తెలంగాణ - సిద్దిపేట



క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని ఎమ్మెల్యే హరీశ్‌రావు సూచించారు. ఫుట్‌బాల్ స్టేడియంలో ఇంటర్ స్కూల్ డిస్ట్రిక్ట్ ఫుట్ బాల్ చాంపియన్ షిప్ పోటీలను ఆయన ప్రారంభించారు. సిద్దిపేట క్రీడాకారులు ఆటల్లో అగ్రగామిగా నిలవాలన్నారు. స్విమ్మింగ్ ఫుల్ జాతీయ స్థాయిలో పోటీలకు, బ్యాడ్మింటన్, వాలీబాల్ రాష్ట్ర, జాతీయ స్థాయి సెలెక్షన్స్, ఫుట్‌బాల్ సెలెక్షన్స్, రంగనాయక సాగర్ వద్ద జాతీయ స్థాయి సైక్లింగ్ పోటీలు వేదిక మన సిద్దిపేట అయిందని అన్నారు. ఫ్లడ్ లైట్స్ వెలుగులతో అంతర్జాతీయ ప్రమాణాలతో క్రికెట్ స్టేడియం ఏర్పాటు చేసుకున్నామన్నారు. కొంతమంది క్రీడా కారులను రంజీ ట్రోఫీ సెలెక్షన్ చేసుకున్నామన్నారు. ఇటీవల జాతీయ స్థాయి లో ఎంపిక అయిన జమ్మూ కాశ్మీర్ లో ఆడిన అబ్దుల్ సమద్ ను, రాష్ట్ర స్థాయి లో ఎంపిక అయిన శివ గణేష్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్ మల్లికార్జున్, ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి అక్బర్ నవాబు పాల్గొన్నారు.

సేవాలాల్ మహరాజ్ జయంతిని దేశ వ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



సేవాలాల్ మహరాజ్ జయంతిని దేశ వ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని లంబాడి హక్కుల పోరాట సమితి సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు రామావత్ సురేష్ నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో 15 కోట్ల గల బంజారా గిరిజనుల ఆరాధ్య దైవం బాల బ్రహ్మచారి సంత్ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 జయంతిని దేశవ్యాప్తంగా సెలవు దినంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.

గురుకులాల విజేతలు

నవతెలంగాణ ములుగు

సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ములుగులో ఇంటర్‌తో పాటు జేఈఈ మెయిన్స్ అడ్వాన్స్, నీట్, ఎంసెట్లతో కోచింగ్ తీసుకొని పలు విద్యార్థినులు విజయం సాధించారు. జి. కవిత ఐఐటి వారణాసిలో జే.పావని, ఎన్ఐటి రాయపూర్‌లో డి.అంజలి, జేఎన్టీయూ జాతీయ స్థాయిలో సాయి కీర్తి, కాకతీయ యూనివర్సిటీలో పూజ, ఉస్మానియా యూనివర్సిటీలలో 33 మంది టాప్ టెన్ లో ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు సాధించారు. 90 శాతం బైపిసి విద్యార్థినిలు ఎంసెట్లో అర్హత సాధించారు. ఐదుగురు విద్యార్థినిలు ఓ పి బి సి లాంగ్ టైం నీటిలో కోచింగ్ కి హరిత సాధించారు. ప్రస్తుతం టి ఎస్ డబ్ల్యూఆర్ఎస్‌వారు కల్పిస్తున్న సిఓఈ సెట్ ఎగ్జామ్‌కు దరఖాస్తు చేసుకోవాలని ములుగు కళాశాల ప్రిన్సిపాల్ సూచించారు. ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలు ఇట్టి పరీక్షకు అర్హులు అప్లై చేసుకోవడానికి చివరి తేదీ జనవరి 15వ తారీకు వరకు ఉన్నదని ప్రిన్సిపల్ సూచించారు.

బెజ్జంకికి చేరిన రాముని అక్షింతలు

నవతెలంగాణ-బెజ్జంకి



అయోధ్యలో జరుగుతున్న శ్రీ రామ ఆలయ నిర్మాణం సందర్భంగా రామకృష్ణ తీర్థ ట్రస్ట్ అధ్వర్యంలో అక్షింతలు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మినరసింహ స్వామి ఆలయం వద్దకు గురువారం చేరాయి. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు భక్తి శ్రద్ధలతో అక్షింతలకు ప్రత్యేక పూజలు చేశారు.

అట్టహాసంగా ప్రజాపాలన

- ఆరు గ్యారంటీల అమలుకు దరఖాస్తులు
- పల్లెలు, వార్డుల్లో పకడ్బందీగా ప్రజాపాలన సభలు
- భాగస్వాములైన ప్రజాప్రతినిధులు, అధికారులు
- పర్యవేక్షించిన కలెక్టర్లు
- సంగారెడ్డి, జోగిపేట, టేక్మాల్‌లో ప్రారంభించిన మంత్రి దామోదర రాజనర్సింహ





నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా గురువారం అట్టహాసంగా ప్రారంభమైంది. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల వ్యాప్తంగా ఉన్న 74 మండలాలు, 17 మున్సిపాలిటీల్లోనూ షెడ్యూల్ ప్రకారం ఎంపిక చేసిన గ్రామాలు, వార్డుల్లో ప్రజా పాలన సభలు నిర్వహించారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ సంగారెడ్డి పట్టణం, జోగిపేటతో పాటు మెదక్ జిల్లా టేక్మాల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సభల్లో పాల్గొని ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అక్కడికి వచ్చిన ప్రజలతో ఆయన మాట్లాడారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో దరఖాస్తుల స్వీకరణ కోసం ఏర్పాటు చేసిన కౌంటర్లు, సదుపాయాలు, దరఖాస్తు ఫారాలు అందుతున్నాయా లేదా అనే విషయాలపై అధికారులతో మాట్లాడారు. మూడు జిల్లాల్లోని కలెక్టర్లు, ఎస్పీలు, ఆర్డీఓలు, నియోజకవర్గ, మండల స్పెషలాఫీసర్లు గ్రామ, వార్డు సభల నిర్వహణను పర్యవేక్షించారు. దరఖాస్తులు చేసుకునేందుకు పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు. తొలి రోజు నిర్వహించిన గ్రామ, వార్డు సభల్లో ఆరు గ్యారంటీలలో ప్రకటించిన పథకాల కోసం ప్రజలు దరఖాస్తులు చేసుకున్నారు. కొన్ని గ్రామాల్లో ముందే దరఖాస్తు ఫారాల్ని కుటుంబాల వారిగా అందజేశారు. చాలా చోట్ల ముందస్తుగా దరఖాస్తులు ఇవ్వకపోవడంతో వాటి కోసం ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నిర్దేశించిన ఫారంలో అన్ని వివరాలు నమోదు చేసే విషయంలో అధికారుల బృందాలు ప్రజలకు సూచనలు, సలహాలిచ్చేందుకు హెల్ప్ డెస్క్‌ల్ని కూడా ఏర్పాటు చేశారు. రేషన్‌కార్డులేని వాళ్లు, ఇతర ప్రాంతాలకు తాత్కాలిక వలసలు వెళ్లిన వాళ్లు కూడా సొంతూర్లో దరఖాస్తు చేసుకునేందుకు వచ్చారు. దివ్యాంగులు, మహిళలకు ప్రత్యేకంగా కౌంటర్లు ఏర్పాటు చేశారు. ప్రజలు ఉండేందుకు వీలుగా గ్రామ పంచాయతీల వల్ల ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద టెంట్లు వేశారు. మంచినీరు, మెడికల్ కిట్స్ అందుబాటులో పెట్టారు. కౌంటర్లలో క్యూ పద్ధతిలో దరఖాస్తులు స్వీకరించిన అధికారులు వాటిని భద్రంగా ప్రత్యేకంగా సంచుల్లో తీసుకెళ్లారు. దరఖాస్తు ఫారాలు నింపేందుకు చాలా మందికి అవగాహన లేకపోవడంతో అధికారులు, స్థానికంగా ఉన్న ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడీలు, విద్యా వాలంటీర్లు సహాయపడ్డారు. వంద కుటుంబాలకు ఒక కౌంటర్ చొప్పున ఏర్పాటు చేసినందుకు వాటిల్లో ప్రజలు దరఖాస్తులిచ్చారు. ప్రభుత్వం రూపొందించిన దరఖాస్తు ఫారంతో పాటు కొందరు సాధారణ సమస్యలపై కూడా దరఖాస్తులు చేసుకున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్లు, ఇతర ప్రజా ప్రతినిధులు వారి ప్రాంతాల్లో జరిగిన సభల్లో పాల్గొన్నారు. పార్టీలకు అతీతంగా ప్రజా ప్రతినిధులు ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొనడంతో ఎక్కడా అభ్యంతరాలు, వివాదాలు చోటు చేసుకోలేదు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పటోళ్ల సంజీవరెడ్డి, మైనంపల్లి రోహిత్‌రావు, బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, సునీతాలక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్‌రెడ్డి, మాణిక్యరావు పాల్గొన్నారు. పోలీస్ శాఖ నుంచి కూడా మూడు జిల్లాల్లోనూ గ్రామ, వార్డు సభలు జరిగిన ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్ శాఖ నుంచి కూడా కొన్ని చోట్ల రైటర్లను దరఖాస్తు ఫారాలు నింపేందుకు వీలుగా ప్రజలకు సహాయపడిన పరిస్థితి ఉంది.

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం : మంత్రి దామోదర రాజనర్సింహ

సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమాన్ని ఆయన సంగారెడ్డి పట్టణంలోని 3వ వార్డు, చౌటకూరు మండలంలోని శివ్వంపేట, అందోల్ మండలంలోని అమ్మాయిపేటలో అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించే బాధ్యత ప్రభుత్వానిదన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను అమల్లోకి తెచ్చే బాధ్యత అధికార యంత్రాంగానిదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీల హామీని అమలు చేయడం కోసం దకఖాస్తుల్ని స్వీకరిస్తున్నామన్నారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల్ని పరిశీలించి రాబోయే రోజుల్లో అర్హులకు న్యాయం చేకూరుస్తామని తెలిపారు. ప్రభుత్వం ప్రజల వద్దకే వచ్చిందన్నారు. అర్హులకు ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందన్నారు. జనవరి 6 వరకు దరఖాస్తుల్ని స్వీకరిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హులైన అందరికీ ఆరు గ్యారంటీలు అందుతాయన్నారు. కొత్త సంవత్సరం ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమాన్ని కచ్చితంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఆరు గ్యారంటీల్లో భాగంగా మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్లు, చేయూత పథకాలకు సంబంధించి ప్రజలు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, ఎస్పీ రూపేష్, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డీసీసీ అధ్యక్షురాలు నిర్మలాజగ్గారెడ్డి, ఆర్డీఓ రవింద్రరెడ్డి, మున్సిపల్ చైర్మన్ బొగుల విజయలక్ష్మి, కమిషనర్ సుజాత పాల్గొన్నారు.

అందోల్‌లో పరిశ్రమలు నెలకొల్పేందుకు కృషి

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

నవతెలంగాణ జోగిపేట







అందోల్ నియోజకవర్గంలో యువతకు ఉపాధి మార్గాల కోసం పరిశ్రమలు తీసుకురావడానికి కృషి చేస్తానని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా అందోల్ మండలంలో నిర్వహించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం, రూ.10 లక్షలతో రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. మిగిలిన మహాలక్ష్మి పథకం, రూ.500 కే గ్యాస్ సిలిండర్, ఇండ్ల స్థలాలు, 200 లోపు ఉచిత కరెంటు, రైతుబంధు వంటి సంక్షేమ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తామని ఆయన హామీనిచ్చారు. ప్రజా సంక్షేమానికి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్ శరత్ మాట్లాడుతూ తహసీల్దార్లు, ఎంపీడీవోల ఆధ్వర్యంలో 99 బృందాలను ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. దివ్యాంగులకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి అక్కడ హెల్త్ క్యాంపులు కూడా అందుబాటులో ఉంచామన్నారు. కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, డిఎంహెచ్వో గాయత్రీ దేవి, ఆర్డీవో పాండు, ఎంపీడీవో సత్యనారాయణ, డీఎస్పీ రమేష్, మండల స్పెషల్ ఆఫీసర్ గీత, డిపిఆర్ఓ విజయలక్ష్మి, సిడిపిఓ ప్రియాంక, సర్పంచులు బాలమణి రవిశంకర్, భాగ్యమ్మ యేసయ్య, పిఎసిఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, కౌన్సిలర్లు నాగరాజు, దుర్గేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్, హనుమాన్లు, వినయ్ గౌడ్, రమేష్ గౌడ్, శివ శంకర్ గౌడ్, అశోక్, అనిల్ యాదవ్, రాజు, అనిల్, ఐకెపి ఎపిఎం మాణిక్యం, ఎంపీఓ సౌజన్య, సూపరింటెంట్ అశోక్, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ టేక్మాల్

ప్రజల మనోభావాలను అర్థం చేసుకోవాలనే ఉద్దేశంతో ప్రజాపాలనను తీసుకొచ్చామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం టేక్మాల్ మండలం చల్లపల్లి, అల్లాదుర్గం మండలంలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. టేక్మాల్ మండలాన్ని సంగారెడ్డి జిల్లాలో కలపాలని మంత్రికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నిమ్మ రమేష్, పాపయ్య, మజహార్, కిషోర్, సర్పంచ్ గోపాల్, చంద్రయ్య, సత్యనారాయణ, మల్లారెడ్డి, కిష్టయ్య, యాదయ్య ఉన్నారు.

నవతెలంగాణ రాయికోడ్

ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ అన్నారు. గురువారం మండల పరిధిలోని సింగీతం గ్రామంలో ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికి ఆరు పథకాలను వర్తింప చేస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి అంజయ్య ,ఎంపీపీ మమతా అశోక్, గ్రామ సర్పంచ్ సంతోష్ ,ఎంపీటీసీ నిరంజన్, సర్పంచ్ లు కేదార్నాథ్ పాటిల్, నర్సింలు నాయకులు పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు తగ్గించకపోతే చావే శరణ్యం

- రోడ్డెక్కిన మిట్టపల్లి బాధితులు
- రోడ్డుపై బైఠాయించి నిరసన

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్



మిట్టపల్లి గ్రామం మీదుగా నిర్మాణం చేస్తున్న ఫోర్ లైన్ రోడ్డు నిర్మాణ పనులు, రైల్వేలైన్ కోసం నిర్మిస్తున్న బ్రిడ్జ్ పొడవును తగ్గించి పాత లెక్కల ప్రకారమే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం మిట్టపల్లి గ్రామ బాధితులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ధర్నా సుమారు గంట సేపు కొనసాగింది. విద్యార్థులు కళాశాలకు, ఉద్యోగులు ఆఫీసులకు వెళ్లే సమయం కావడంతో రోడ్డుకు ఇరువైపులా భారీగా ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని త్రీ టౌన్ సిఐ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో బాధితులతో మాట్లాడి ధర్నా కార్యక్రమాన్ని విరమింప చేశారు. ఈ సందర్భంగా బాధితులు శ్రీనివాస్, పద్మ, సంతోష్, లింగం తదితరులు మాట్లాడుతూ గతంలో రోడ్డు నిర్మాణం కోసం 100 ఫీట్ల మార్కింగ్ చేసినప్పుడే తాము స్థలం నష్టపోయామని అయినా అందరి మంచి కోసం ఒప్పుకున్నామని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన మార్కు ప్రకారంగానే ఇంటి స్థలాలను నిర్మాణం చేసుకున్నామని వ్యాపార సంస్థలను నిర్మాణం చేసుకున్నామని ఓపెన్ ప్లాట్స్ ను కూడా కొనుక్కున్నామని తెలిపారు. అన్ని చేసిన తర్వాత ఇప్పుడు మళ్ళీ వచ్చి పాత మార్కు నుండి 25 ఫీట్లు పెంచి మళ్లీ మార్కు చేయడంతో తాము నిర్మాణం చేసుకున్న ఇండ్లతో పాటు ఖాళీ స్థలాన్ని కూడా పూర్తిస్థాయిలో నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రిడ్జి పొడవు పెంచడం వలన అనేక రకాల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని దానివలన సమస్యలు వస్తున్నాయని అవసరమైన మేరకు మాత్రమే బ్రిడ్జిని నిర్మించి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఇట్టి విషయమై సంబంధిత అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన స్పందించకపోవడంతో రోడ్డుపై ధర్నాకు దిగే పరిస్థితి వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా బాధితులను అందరం కలిసి భవిష్యత్తులో చేసే పోరాటాలకు జరిగే చర్యలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి వస్తుందని అన్నారు. ఈ విషయమై త్వరలో జిల్లా మంత్రి దృష్టికి తీసుకు వెళ్తామని తెలిపారు. బాధితుల వద్దకు చేరుకున్న సీఐ భాను ప్రకాష్ బాధితులు తమ డిమాండ్లను పేపర్ పై రాసుకొని వస్తే కలెక్టర్ దగ్గరికి తీసుకువెళ్లి మాట్లాడి సమస్య పరిష్కారం దిశగా కృషి చేసే ప్రయత్నం చేద్దామని చెప్పడంతో ధర్నా విరమించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు చింతల శ్రీనివాస్ కనకమల్లయ్య సంతోష్ రాములు, జెపి యాదవ్ గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు తరిమికొట్టినా సిగ్గు లేదా?

- మెడికల్ కాలేజ్ విషయంలో మాట్లాడే హక్కు లేదు
- మెదక్‌ను చార్మినార్ జోన్‌లో కలిపేందుకు కృషి
- ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేస్తాం
- మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు

నవతెలంగాణ - మెదక్



ప్రజలు తరిమికొట్టి నెల రోజులు కాకముందే కెమెరాల ముందుకొచ్చి సిగ్గూ షరం లేకుండా పనికిమాలిన మాటలు మాట్లాడుతున్నారు. మెడికల్ కాలేజ్ విషయంలో మాట్లాడే హక్కు లేదు. మెదక్‌ను చార్మినార్ జోన్‌లో కలిపేందుకు కృషి చేస్తా. ఇసుక మాఫియాకు అడ్డుకట్ట వేస్తాం' అని మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు అన్నారు. మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేను ఉద్దేశించి మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు పైన పేర్కొన్న విధంగా స్పందించారు. గురువారం మెదక్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ అవినీతి అరాచక పాలన అంతం చేసి ప్రజాపాలన అందజేస్తామని, ఇచ్చిన మాటను నిలబెట్టుకునే విధంగా కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ప్రభుత్వమే ప్రజల దగ్గరికి వస్తుందని తెలిపారు. మెదక్‌ను అభివృద్ధిలో, సేవా కార్యక్రమంలో ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. రేషన్ కార్డు లేనివారి వివరాలు తీసుకుంటామని, ఆరు గ్యారెంటీలను అమలుచేసే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మెదక్‌ను చార్మినార్ జోన్ లో కలిపే విధంగా కృషి చేయడంతో పాటు సీఎం దృష్టికి విషయాన్ని తీసుకెళ్తామన్నారు. మెదక్ నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన మాట మేరకు నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేస్తా అన్నారు. రాత్రి పగలు ప్రజల కష్టాల్లో పాలుపంచుకుంటామన్నారు. మెదక్ లో మెడికల్ కాలేజ్ విషయంలో మాట్లాడే హక్కు మాజీ మంత్రి, మాజీ ఎమ్మెల్యేకు ఉందా అని ప్రశ్నించారు. పదేళ్ల నుంచి చేయనిది మూడు నెలల్లో ఎలా చేస్తారన్నారు. మెదక్‌లో జరుగుతున్న ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేస్తామని వివరించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్ చౌదరి, సుప్రభాత రావు, ముత్యం గౌడ్, బొజ్జ పవన్, పరుషు రాం గౌడ్, రామచంద్ర గౌడ్, శివ తదితరులు ఉన్నారు.

పెండింగ్ స్కాలర్షిప్ విడుదల చేయాలి: ఎస్ఎఫ్ఐ





నవతెలంగాణ జహీరాబాద్

విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, గత ప్రభుత్వం పెంచిన హాస్టల్ మెస్ కాస్మోటిక్ చార్జీలు అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ ఏరియా కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. గురువారం జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావుకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న బకాయిలు రూ.7,792 కోట్లు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అతీక్, రాఘవేంద్ర, అరుణ్ కుమార్, సాయి, సునిల్ పాల్గొన్నారు.

నవతెలంగాణ-సంగారెడ్డి

పెండింగ్లో ఉన్న రూ.7,792 కోట్ల స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌కు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్ మాట్లాడుతూ తెలంగాణలో గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించిందన్నారు. సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ టౌన్ నాయకులు వికాస్, గోపాల్, చరణ్ పాల్గొన్నారు.

సమస్య పరిష్కారం.. విజయానికి సోపానం

- గీతం ఆతిథ్య ఉపన్యాసంలో ఎన్ఐటీ రూర్కెలా ప్రొఫెసర్ సింగం జయంతు

నవ తెలంగాణ - పటాన్‌చెరు



మన చుట్టూ ఉన్న సమాజంలోని సమస్యలను గుర్తించి, వాటికి పరిష్కారాలు చూపగలగడం విజయానికి తొలి మెట్టుగా ఎన్ఐటీ రూర్కెలాలోని మైనింగ్ ఇంజనీరింగ్ విభాగం ప్రొఫెసర్ సింగం జయంతు అభివర్ణించారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'వాలుల స్థిరత్వంపై జియోటెక్నికల్ పరిశోధన' అనే అంశంపై గురువారం ఆయన ఆతిథ్య ఉపన్యాసం చేశారు. ఓ సమస్యను పరిష్కరించాలనే ఉమ్మడి లక్ష్యంతో, దానిని ఓ ప్రాజెక్టుగా విద్యార్థులు చేపట్టి, వినూత్న పరిష్కారాలతో అద్భుత ఫలితాలను సాధించవచ్చని సూచించారు.తవ్వకం పూర్తయిన ఓపెన్కాస్ట్ గనులను పూడ్చి, ఆ భూమిని వ్యవసాయానికి పనికొచ్చేలా పునర్వినియోగం లోకి తెచ్చే మార్గాలను, అందులో అనుసరించాల్సిన మెళకువలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. గనులు తవ్వేప్పుడు వచ్చిన మట్టి, వ్యర్థాలతో ఫ్లై యాష్ కూడా 3బీ1 నిష్పత్తిలో కలిపి, వాటిని పూడ్చడానికి వాడాలన్నారు. దానిని బాగా చదును చేయడంతో పాటు రెండు మీటర్ల పై పొరను సారవంతమైన మట్టితో నింపితే, వ్యవసాయం చేసి, పంటలు పండించొచ్చని ప్రొఫెసర్ సింగం తెలియజేశారు. ఈ రంగంలో సహకారం, ఆవిష్కరణల ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.తొలుత, కోర్ ఇంజనీరింగ్ డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రి అతిథిని పరిచయం చేయగా, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి అఖిలేష్ చేపూరి అతిథిని సత్కరించారు. హైబ్రీడ్ విధానంలో నిర్వహించిన ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు, పరిశ్రమ నిపుణులు పాల్గొన్నారు. మైనింగ్ ఇంజనీరింగ్ లో వినూత్న పరిశోధనలు, తాజా పురోగతిపై ఓ అవగాహనను ఏర్పరచుకున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సంగారెడ్డి
2
శుక్రవారం | 29 డిసెంబర్ 2023 | www.navatelangana.com

మల్లికార్జున గర్భగుడికి నూతన ద్వారం నిర్మాణం



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట పట్టణంలోని మల్లన్న కాలనీలో శ్రీ మల్లికార్జునస్వామి ఆలయ పునర్నిర్మాణంలో భాగంగా గురువారం ఉదయం మల్లికార్జున గర్భగుడికి కురుమ సంఘం సభ్యులు నూతన రాతి ద్వారం నిర్మాణం పనులు చేపట్టారు. రాతి ద్వారా నిర్మాణం పనులు అనంతరం రాతి ద్వారం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. మల్లన్న స్వామి గర్భగుడికి సంబంధించిన జోగిపేట పట్టణ గుమాస్తా సంఘం సహకారంతో ఈ నూతన రాతి ద్వారా నిర్మాణం పనులు చేపడుతున్నారు. కార్యక్రమంలో అందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ గూడెం మల్లయ్య, గుమస్తా సంఘం అధ్యక్షులు డాకూరి శంకరయ్య, ప్రధాన కార్యదర్శి మహేష్ యాదవ్, కోశాధికారి నర్సింలు, సభ్యులు లక్ష్మణ్, మల్లేశం, ఆనంద్, దుర్గయ్య కాడల రాములు, లక్ష్మయ్య కురుమ సంఘం సభ్యులు శ్యాంప్రసాద్, జి. వెంకటేశం, గోపాల్, చందు, సదాశివ, బిర్ల శంకర్, అనిల్, ఉప నాగరాజ్, కుమారస్వామి, మల్లేశం, జోగినాథ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేటలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ



నవతెలంగాణ-జోగిపేట

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం పార్టీ కార్యాలయంలో జండా ఆవిష్కరించారు. జోగిపేట మాజీ ఎంపీటీసీ డాకూరి వెంకటేశం జెండా ఆవిష్కరించారు. కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో జోగిపేట మున్సిపల్ కౌన్సిలర్లు ఆకుల చిట్టిబాబు, డాకూరి శంకర్, దుర్గేష్, చందర్, కోఆప్షన్ సభ్యులు అల్లే శ్రీకాంత్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు శివరాజ్, జోగిపేట మాజీ వార్డు సభ్యులు పట్లోళ్ల ప్రవీణ్, కాంగ్రెస్ నాయకులు చిట్యాల మధు, ఉలవల సతీష్, కృష్ణ, భాస్కర్, చింతకుంట శివ, శ్రీనివాస్ గౌడ్, రాములు, గోహెర్, చోటు, అశోక్, దశరథ్, మురళి, శ్రీశైలం, అనిల్, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను పకడ్బందీగా అమలు చేస్తాం







నవతెలంగాణ నారాయణఖేడ్ రూరల్

ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతామని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 1, 2వ వార్డులు, నిజాంపేట్ గ్రామాలలో శాసనసభ్యులు పట్లోళ్ల సంజీవ రెడ్డి గురువారం ప్రజాపాలనను ప్రారంభించారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి. నారాయణఖేడ్ ఆర్ డి ఓ వెంకటేశం. నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రత్యేక అధికారి శ్రీధర్. మున్సిపల్ కమిషనర్ గోపు మల్లారెడ్డి, మున్సిపల్ మేనేజర్ వెంకట శివయ్య, మున్సిపల్ చైర్మన్ రూబీ నా నజీబ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ దారం శంకర్, కౌన్సిలర్ వివేకానంద, రాజేష్ చౌహాన్, హనుమాన్లు శెట్టి శంకర్, శంకర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాయరు గారు పాల్గొన్నారు.

నవతెలంగాణ - ఝరాసంగం

అభయహస్తం పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ అందించాలని, అందుకు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. మండలంలోని ఝరాసంగం, కుప్పానగర్, కక్కర్ వాడ, సిద్ధపూర్ గ్రామాలలో గురువారం ప్రజా పాలన కార్యక్రమాలు నిర్వహించారు. సిద్ధపూర్ గ్రామంలో నిర్వహించిన సభకు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందాలని పేర్కొన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వం కాదు.. కక్ష సాధింపు ప్రభుత్వం అని విమర్శించారు. లబ్ధిదారుల నుండి దరఖాస్తులు తీసుకోవడంలో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశారు. మొదటి రోజు సుమారు 950 వరకు దరఖాస్తులు వచ్చాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హనుమంత్ రావు పాటిల్,ఎంపిపి దేవదాస్, తహశీల్దార్ సంజీవ్ రావు,ఎంపీడీఓ సుజాత, మండల ప్రత్యేక అధికారి బిక్షపతి, పంచాయతీ కార్యదర్శులు, ఆయ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీలు పాల్గొన్నారు.

నవతెలంగాణ - పటాన్ చెరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆరు గారెంటీలను అమలు చేయాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు గురువారం జీహెచ్ఎంసీ, భానూర్, రామేశ్వరం బండ ఐనోల్ గ్రామాలలో జరిగిన ప్రజాపాలనలో ప్రజల నుంచి అన్యూహ స్పందన లభించింది. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ ఐడీఏ బొల్లారం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మెన్ కొలను రోజా బాల్‌రెడ్డి అన్నారు. గురువారం బొల్లారంలోని పోచమ్మ బస్తీలో ప్రజాపాలనను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ బొల్లారం మున్సిపాలిటీలోని అధికారికంగా ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. 1 వార్డు, 19 వ వార్డు పోచం బస్తీలో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కొలను బాల్ రెడ్డి,కౌన్సిలర్లు చంద్రారెడ్డి, జైపాల్ రెడ్డి, వారాల గోపాలమ్మ,బొల్లారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, కమిషనర్ సంగారెడ్డి ,ఆర్వో శ్రీధర్ , పాండు, రాజు గౌడ్ , శివ సాయి, వర్మ , సూరి, వెంకట్ కిషోర్, సునీల్, అభిషేక్, కాంగ్రెస్ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నవతెలంగాణ జహీరాబాద్

ప్రజల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతోనే ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీపీ గిరిధర్‌రెడ్డి అన్నారు. మండలంలోని చిరాగ్‌పల్లి, కొత్తూరు బి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తు ఫారాలను ప్రతి ఇంటికి పంపించడం జరిగిందన్నారు. దరఖాస్తుకు రేషన్, ఆధార్ కార్డు జత చేయాలన్నారు. ఎంపీడీవో సుమతి, డాక్టర్ సీతారామరాజు, ప్రత్యేక అధికారి శ్రీనివాస్, ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ మహమ్మద్ సాబీర్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి వసంతకుమారి , గ్రామ సర్పంచ్లు నర్సింహారెడ్డి , జగన్మోహన్, గ్రామ పంచాయతీ వార్డు మెంబర్లు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సదాశివపేట

సదాశివపేటలో మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మ ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ప్రజా పాలన సందేశాన్ని ప్రజలకు వివరించారు. 2వ వార్డులో వార్డ్ కౌన్సిలర్ జ్యోతి, మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ లు పిల్లోడి విశ్వనాథం,బెగరి జ్యోతి, మున్సిపల్ అధికారులు రాజేష్,వెంకటేశం, వార్డ్ ఇంఛార్జి,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ ఐడీఏ బొల్లారం

ప్రజల వద్దకే ప్రజాపాలన, ఆరు గ్యారంటీ పథకాలు అమలకు తమ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మున్సిపల్ వైస్ చైర్మన్ అంతిరెడ్డిగారి అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం అభయ హస్తం ప్రజా పాలనలో ఆయన మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ తమ ప్రభుత్వం ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నవతెలంగాణ - గుమ్మడిదల

గుమ్మడిదల మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు పుట్టా నర్సింగ్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఇందిరాగాంధీ విగ్రహానికి పార్టీ కండువా వేసి వేడుకలు ప్రారంభించారు. నల్లవల్లి కొత్తపల్లి గ్రామాలలో ఆరు గ్యారెంటీల దరఖాస్తు ఫారాలను అందజేశారు. ఎంపీడీవో చంద్రశేఖర్, తహసీల్దార్ గంగాభవాని, ఆర్ఐ శ్రీనివాస్‌రెడ్డి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో టిపిసిసి కార్యవర్గ సభ్యులు కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఏం నరేందర్ రెడ్డి యువ నాయకులు కొత్తపల్లి నరేందర్ రెడ్డి, ఎంపీటీసీలు నాగేందర్ గౌడ్, గోవర్ధన్ గౌడ్, కనుకుంట గ్రామ సర్పంచ్ నీలమ్మ కొత్తపల్లి గ్రామ ఉప సర్పంచ్ విజయ్ కుమార్, నాగిరెడ్డి గూడెం గడ్డం సుభాష్ రెడ్డి, మాజీ సర్పంచ్ రవీందర్, మాజీ ఎంపీటీసీ కృష్ణ గౌడ్, నాయకులు తులసి దాసు, నరేందర్ రెడ్డి, శేంకర్ యాదవ్, రాములు గౌడ్, కే రాజీ రెడ్డి, కవ్వం రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి నర్సింగ్, ఆంజనేయులు, బాలు గౌడ్, మల్లేష్, శ్రీనివాస్, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ -పట్పల్లి

మండలంలోని దేవూనూర్, పాలడుగు గ్రామాలలో గ్యారంటీల అమలుకు మండల ప్రత్యేక అధికారి పిరంగి పర్యవేక్షణలో గురువారం ప్రజాపాలన గ్రామసభలు ప్రారంభమయ్యాయి. ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. దరఖాస్తు జిరాక్స్‌కు డబ్బులు వసూలు చేస్తున్నారని, అధికారులు స్పందించి ప్రజలు కోరుతున్నారు. కార్యక్రమంలో మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు నర్సింలు, ఎంపీపీ భర్త నర్సింలు, జెడ్పీటీసీ భర్త శ్రీకాంత్, ఉమ్మడి మాజీ రేగోడ్ మండలం ఎంపీపీ పత్రి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మునిపల్లి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారంటీ పథకాలకు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం మండలంలోని మక్తక్యాసారం, గారప్లలి, కల్లపల్లి బేలూర్, చీలపల్లి గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈఓ దశరథ్, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సతీష్‌కుమార్, సర్పంచులు మల్లేశం, సుశీలమ్మ, సత్తమ్మ వీరన్న పాటిల్, మాజీ ఎంపీటీసీలు మనోహర్, వెంకట్రాములు, సుధాకర్‌రెడ్డి, నరేందర్ గౌడ్, పార్టీ మండల ఉపాధ్యక్షుడు రసూల్‌పటేల్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ జిన్నారం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తుల సమర్పణకు జిన్నారం మండలంలో ప్రజలు ఆసక్తి కనబరిచారు. గురువారం మండలంలోని అండూర్, గడ్డపోతారం గ్రామపంచాయతీ పరిధిలో తహసీల్దార్ రవికుమార్, ఎంపీడీవో రాములు పర్యవేక్షణలో డి ఎల్ పి ఓ జిన్నారం మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్ రెడ్డి సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్, ఎంపీపీ రవీందర్ గౌడ్, సర్పంచులు పులిగిల్ల ప్రకాశం చారి, సయ్యద్ ఖదీర్, జిన్నారం మండల వ్యవసాయ అధికారి రవీంద్రనాథ్ రెడ్డి, ఎంపీ ఓ సంతోష్ కుమార్, ఏఈఓ దామోదర్, సెక్రటరీలు స్రవంతి, వెంకట్ బృందం ఆధ్వర్యంలో ప్రజాపాలన గ్రామసభలు ప్రారంభించారు.మొదటి రోజు 9 వేల దరఖాస్తులను పంపిణీ చేసినట్లు జిన్నారం మండల స్పెషల్ ఆఫీసర్ డి ఎల్ పి ఓ సతీష్ రెడ్డి తెలిపారు. ఆరు గ్యారంటీలు అందరికి అందేలా చూడాలని పెంటమ్మ కోరారు. గ్రామ సభలకు హాజరైన చాలామంది దరఖాస్తు నింపడంలో ఇబ్బంది పడ్డారు. ఎక్కువ దరఖాస్తులు కావాలని కొందరు సిబ్బందిని అడిగారు. కార్యక్రమంలో అండూర్ గడ్డపోతారం గ్రామపంచాయతీ సర్పంచులు పాలకవర్గం, నాయకులు సత్యనారాయణ, దాసరి శ్రీకాంత్ రెడ్డి, రాజిరెడ్డి, రవి గౌడ్, జిన్నారం ఎస్ఐ విజయరావు ఐసిడిఎస్, ఎలక్ట్రిసిటీ, హెల్త్ , పోలీసు విద్యుత్తు శాఖల సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.















కాంగ్రెస్ పేదల పార్టీ



నవతెలంగాణ-నారాయణఖేడ్ రూరల్

కాంగ్రెస్ పేదల పార్టీ అని మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ అన్నారు. కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజీవ్ చౌక్‌లో పార్టీ జండాను టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శంకరాయస్వామి, పట్లోల సుధాకర్ రెడ్డి, నారాయణఖేడ్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహెర్ సబ్, ముఖ్య నాయకులు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు కర్యకర్తలు పాల్గొన్నారు,

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-పటాన్ చెరు

పటాన్ చెరు పారిశ్రామిక వాడలో గురువారం కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పటాన్‌చెరు మండలంలోని రుద్రారంలో కాంగ్రెస్ నాయకులు మాజీ యూత్ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బి. రాంగోపాల్ ఆధ్వర్యంలో ఆవిర్భావ కేకు కట్ చేశారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కుర్మా వెంకన్న, ఎంపీటీసీ హరిప్రసాద్ రెడ్డి, వార్డు సభ్యులు లక్ష్మారెడ్డి, సందీప్ గౌడ్, నాయకులు రుక్మారెడ్డి, నరసింహారెడ్డి, నరసింహ గౌడ్, ఆదిత్య రెడ్డి, సాయిబాబా, హేమంత్, నర్సింలు, సాయి తదితరులు పాల్గొన్నారు.

జిన్నారంలో కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-జిన్నారం

జిన్నారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉమ్మడి జిన్నారం మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి శ్రీకాంత్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మాదారం రాజు గౌడ్ పాల్గొన్నారు.

మంత్రి దామోదర్‌కు సన్మానం



నవతెలంగాణ-జోగిపేట

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సి.దామోదర్ రాజనర్సింహను గురువారం అందోల్ మండలం అల్మాయపేట గ్రామంలో ఘనంగా సన్మానించారు. గ్రామ మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు అశోక్, గ్రామ శాఖ అధ్యక్షులు రాయిని అనిల్ కుమార్, గ్రామ యూత్ అధ్యక్షులు రాజు, నాయకులు టి. అనిల్ తదితరులు శాలువా, పూలమాలలు, పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించారు. మంత్రి హెూదాలో మొదటిసారిగా గ్రామానికి రావడం పట్ల వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

చెరుకు క్రషింగ్ ప్రారంభించాలి



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గానికి జీవన ఆధారమైన చక్కెర పరిశ్రమను ప్రభుత్వం కొనుగోలు చేసి వెంటనే క్రషింగ్ ప్రారంభించాలని మూర్తిపాడు గ్రామానికి చెందిన మహేష్ రెడ్డి అన్నారు. గురువారం బుద్ధిపాడు గ్రామం నుండి హైదరాబాద్ వరకు చెరుకు రైతులు, కార్మికులు పాదయాత్ర ప్రారంభించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే చక్కెర పరిశ్రమను స్వాధీనం చేసుకుని రైతులను ఆదుకుంటామని ఇచ్చిన హామీ మేరకు పాదయాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. ముఖ్యమంత్రిని కలిసి వినతి పత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. పాదయాత్రకు సామాజిక ఉద్యమకారుడు ఢిల్లీ వసంత్ మద్దతు తెలిపి చెరుకు రైతులకు మద్దతు ఉంటుందన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



నవతెలంగాణ-సంగారెడ్డి

కర్దనూర్ గ్రామం రవీందర్‌రెడ్డి కుమారు వివాహ వేడుకలలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. పెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం సంగారెడ్డి పీఎస్ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో సదాశివపేట బీఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటిల్ అన్న కొడుకు కూతురు నూతన వస్త్రధారణ కార్యక్రమంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ నాయకులు జైపాల్ రెడ్డి, జడ్పిటిసి కొండల్ రెడ్డి, రామ్ రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చరిత్రలోనే నిలిచిపోనున్న ఆరు గ్యారంటీలు

- కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి

నవ తెలంగాణ - పటాన్ చెరు

కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఆరు గ్యారంటీల పథకాలు తెలంగాణ చరిత్ర పుటల్లో నిలిచిపోతాయని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు, ఐఎన్టీ యూసీ జిల్లా అధ్యక్షులు కొల్కూరి నరసింహారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోకు పాలాభిషేకం చేశారు. కాంగ్రెస్ వ్యవస్థాపన దినోత్సవం సందర్భంగా పట్టణంలోని బస్టాండ్ ఎదురుగా పార్టీ జెండాను ఎగురవేశారు. మాజీ సీఎల్పీ నాయకుడు పి జనార్దన్‌రెడ్డికి నివాళు లర్పించారు. ఎన్నో త్యాగాలు చేసిన ఇందిరా గాంధీ కుటుంబం నుంచి రాబోయే రోజుల్లో భావి ప్రధానిగా రాహుల్ గాంధీ అని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి నాయకులు పట్టణ ఉపాధ్యక్షులు మాదా శేఖర్, యువరాజ్ మోరే న్యాయవాది రంగారావు, హమీద్, పాషా, ఆసిఫ్, కుంచాల కిషన్, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి మృతి





నవతెలంగాణ - ఝరాసంగం

ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం ఉదయం జరిగింది. ఎస్ఐ రాజేందర్‌రెడ్డి కథనం ప్రకారం... మండల పరిధిలోని తుమ్మాన్‌పల్లి గ్రామానికి చెందిన కమ్మర్(25) ఉదయం ఇంటి నుంచి చెత్తను తీసుకుని ఊరి చివరిలో రోడ్డు పక్కనే ఉన్న పెంట కుప్పకు వెళ్లాడు. తిరిగి వస్తుండగా రోడ్డుపై జహీరాబాద్ నుండి రాయికోడ్ వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మరణించాడు. మృతుడికి కుమారుడు ఉన్నారు. ఈ నెల 29న బాలుడి పుట్టు వెంట్రుకల కార్యక్రమం ఉండగా ఈ ఘటన జరగడంతో కుటుంబమంతా కన్నీటి పర్యంతమైంది. కుటుంబీకులు, గ్రామస్తులు సంఘటనా స్థలంలో రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. సమాచారం అందుకున్న సీఐ వెంకటేశం, ఎస్ఐ రాజేందర్‌రెడ్డి, డిపో మేనేజర్ ఘటనా స్థలానికి చేరుకొని హామీ ఇవ్వడంతో రాస్తారోకో విరమించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం మృతదేహాన్ని జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్
శుక్రవారం | 29 డిసెంబరు 2023 | www.navatelangana.com

అధికారులు ప్రోటోకాల్‌ను పాటించాలి

ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి
నవతెలంగాణ-వెల్దుర్తి



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్యారంటీల పథకాల అమల్లో భాగంగా గురువారం మండల పరిధిలో మానేపల్లి గ్రామంలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ ప్రారంభోత్సవానికి నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డికి ఆహ్వానం ఉంది అంతలోనే నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి ముందస్తుగా ఆరు గ్యారంటీల పథకాల కార్యక్రమాన్ని కార్యకర్తలతో కలిసి అధికారుల సమక్షంలో ప్రారంభోత్సవం చేశారు అనంతరం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి వచ్చి ఆశ్చర్యానికి గురయ్యారు ఆహ్వానించడం అంతలోనే అవమానించడం ఎంతవరకు సమంజసమన్నారు అక్కడున్న అధికారులపై మండిపడ్డారు. మళ్లీ ఎప్పుడైనా ఇలా కొనసాగితే ఊరుకునేది లేదన్నారు ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ శ్రేణులున్నారు.

6 గ్యారంటీలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-నర్సాపూర్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డిలు అన్నారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని ఆవంచ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామసభ కార్యక్రమాన్ని వారు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుహాసిని రెడ్డి, రవీందర్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, శ్రీనివాస్ గుప్తా, ఎంపీడీవో మార్టిన్ లూథర్, పంచాయతీరాజ్ ఏఈ స్వామి దాస్, ఎలక్ట్రిసిటీ ఏఈ రాజ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మల్లేశం, ఎంపీటీసీ శోభ విజయకుమార్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశం, అంగన్వాడి టీచర్ రాణి పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్
ఎమ్మెల్యే రోహిత్‌కు వినతి పత్రం అందజేత
నవతెలంగాణ-మెదక్



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ కోరారు. పట్టణంలో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌కు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గురువారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యారంగం సమస్యలతో సతమతమవుతున్నదన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకుల కేజీబీవీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. గత రాష్ట్ర ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచామని ప్రకటించినా, అవి అమలు కావడం లేదన్నారు. గత సంవత్సర కాలం నుంచి హాస్టల్ మెస్ బిల్లులు కూడా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. గత నాలుగేళ్ల నుంచి సుమారు రూ. 7,792 కోట్ల స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్ మెంట్ విడుదల చేయలేదన్నారు. హాస్టల్ విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీల ఊసేలేదన్నారు. పేద విద్యార్థులు తెలంగాణ రాష్ట్రంలో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేయాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించి పెంచిన మెస్ చార్జీలు తక్షణమే అమలు చేయాలని, అద్దె భవనంలో నడుస్తున్న గురుకులాలు కేజీబీవీ సంక్షేమ వసతి గృహాలకు సొంతభవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అజయ్ నాయకులు రవి పాల్గొన్నారు.

ఆరు గ్యారెంటీలు అమలు

మెదక్‌ఎమ్మెల్యే రోహిత్ రావు
నవతెలంగాణ-మెదక్



ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతోపాటు అన్ని హామీలను 100% నెరవేరుస్తామని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు వెల్లడించారు. ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా వివిధ పథకాల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం మండల పరిధిలో ఎల్లాపూర్ గ్రామంలో గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ రావు, జిల్లా కలెక్టర్ రాజర్షిషా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోహిత్ రావు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం పాలన కొనసాగిస్తామని, అందరి కష్టాలలో పాలుపంచుకునే విధంగా పాలన కొనసాగిస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి న పథకాలు ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా కల్యాణ లక్ష్మి లబ్ధిదారులకు ఏడు చెక్కులను ఆయన చేతుల మీదుగా అందించారు.

ఎనిమిది రోజులపాటు దరఖాస్తులు స్వీకరిస్తాం

జిల్లా కలెక్టర్ రాజార్షి షా

ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణలో భాగంగా 8 రోజుల పాటు 5 పథకాలకు సంబంధించిన దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా వెల్లడించారు. ఒక్కో కుటుంబం యూనిట్‌గా ఏర్పాటు చేసిన తర్వాత దరఖాస్తుల పరిశీలన జరుగుతుందన్నారు. రైతు భరోసా భూమి హక్కు పత్రాలతో పాటు బ్యాంక్, ఆధార్ కార్డులతో దరఖాస్తు చేసుకున్న తర్వాత వాటిని పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెల్లడించారు. ఎలాంటి అపోహలకు తావు ఇవ్వకుండా ప్రతిరోజు దరఖాస్తులు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రతి గ్రామంలో దరకాస్తుల స్వీకరణ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ప్రశాంత్ రెడ్డి, స్థానిక సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సతీష్ కుమార్, తహశీల్దార్ లక్ష్మణ్ బాబు, కొత్తపల్లి రైతు సహకార సంఘం చైర్మన్ రమేష్ గుప్తా, మండల పార్టీ అధ్యక్షులు గోవింద్ నాయక్, మండల కోఆప్షన్ సభ్యులు గౌస్ పాషా పాపన్నపేట ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, జిల్లా అధికార ప్రతినిధి శెట్టి శ్రీకాంత్ అప్ప, ఉప సర్పంచ్ అజయ్ నాయకులు శ్రీధర్, నర్సింలు, ఇంద్రసేనారెడ్డి , శ్రీనివాస్, మల్లప్ప, వెంకటేశ్వర రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ఉన్నారు

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని తిప్పనగుళ్ల గ్రామానికి చెందిన బెల్లం మల్లయ్య (53) గురువారం చెట్టుకు ఉరి వేసుకుని మృతి చెందారు. ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి కథనం ప్రకారం మల్లయ్యకు, అతని పాలి వారికి భూవిషయంలో గత ఐదు సంవత్సరాల నుంచి గొడవలు జరగ్గా, కోర్టులో కేసు నడుస్తుంది. బెల్లం మల్లయ్య గత వర్షాకాలంలో వరి పంటను సాగు చేయగా పొలంలో పంట దిగుబడి సరిగా రాకపోవడంతో అప్పుల పాలయ్యాడు. ఈ విషయంలో ప్రతిరోజు చింతిస్తూ, జీవితంపై విరక్తి చెంది, ఊరి బయట గల చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామాయంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్సై తెలిపారు

యువకుడు కనబడటం లేదు

నవతెలంగాణ-నిజాంపేట



మండల పరిధిలోని చల్మెడ గ్రామానికి చెందిన తుమ్మల కిషన్ కుమారుడు రాకేష్ (22) కనిపించకుండా పోయాడు. బుధవారం మధ్యాహ్నం 2.30 ప్రాంతంలో రాకేష్ ఇంట్లో నుంచి నిజాంపేట వెళుతున్నానని చెప్పి తన బైక్ తీసుకొని ఇంట్లో నుంచి వెళ్లిపోయాడు. తిరిగి ఇంటికి రాకపోవడంతో రాకేష్ తండ్రి తుమ్మల కిషన్ చేసిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు

ప్రజా పాలన కార్యక్రమాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

నవ తెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ మండల పరిధిలోని ఆద్మాపూర్ గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమాన్ని గురువారం నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఎంపీడీవో మార్టిన్ లూథర్, ఎంపీఓ వైద్యం శ్రీనివాస్, జడ్పీ కోఆప్షన్ మెంబర్ మన్సూర్, మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్ , సర్పంచ్ జితేందర్ రెడ్డి, నాయకులు సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి

తూప్రాన్ ఆర్డీవో జయచంద్ర రెడ్డి
నవతెలంగాణ-వెల్దుర్తి



ప్రజా పాలనను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తూప్రాన్ ఆర్డీవో జై చంద్ర రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలో మానేపల్లి గ్రామంలో ప్రజా పాలన దరఖాస్తు ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం మండలంలోని తహసిల్దార్ కార్యాలయం చేరుకొని రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రజా పరిపాల దరఖాస్తులు పకడ్బందీగా నిర్వహించేందుకు ఆయా గ్రామపంచాయతీ పరిధిలో ఆయా జనాభా ప్రతిపాదికంగా 100 మందికి ఒక కౌంటర్ చొప్పున ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టెంటు, కుర్చీలు, తాగునీటి, వంటి సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు.

పథకాల అమలు చేసేందుకే ప్రజా పాలన

ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి
నవతెలంగాణ-పెద్ద శంకరంపేట



పేద బడుగు బలహీనవర్గాల అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని బద్దారం గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకే ప్రజాపాలనను కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. అర్హులైన వారందరూ ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులకు అధికారులకు సమర్పించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చెప్పిన విధంగా ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్నారు. మండలంలో ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములు ఉన్నాయో గుర్తించాలని తహసీల్దార్ గ్రేసీ బాయ్‌కు సూచించారు.ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారికి నోటీసులు అందజేయాలన్నారు.

ప్రారంభమైన ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ

నవ తెలంగాణ-నర్సాపూర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ప్రజా పాలనలో భాగంగా మొదటి రోజు నర్సాపూర్ మండల పరిధిలోని హద్మాపూర్, అచ్చంపేట, ఆవంచ.హహ్మద్ నగర్ గ్రామాలలో ఆరు గ్యారెంటీ పథకాలపై గ్రామసభలు ఏర్పాటు చేసి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. అదేవిధంగా నర్సాపూర్ మున్సిపాలిటీలోని ఒకటవ వార్డు హనుమంతపూర్, జగన్నాథ రావు కాలనీ రోషిని పాఠశాలలో రెండో వార్డు ఎన్జీవోస్ కాలనీలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ఈ గ్రామ సభలను ఎంపీడీవో మార్టిన్ లూథర్ తహసీల్దార్ కమలాద్రిల ఆధ్వర్యంలో రెండు టీములుగా ఏర్పాటు చేసి గ్రామ సభలు ఏర్పాటు చేశారు.

అపోహలొద్దు.. గ్యారెంటీలు పక్కాగా అమలు చేస్తాం









నవతెలంగాణ-మెదక్

అపోహలొద్దు.. ఆరు గ్యారెంటీలు పక్కాగా అమలు చేస్తామని మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు పేర్కొన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని ఔరంగబాద్ గ్రామ సభలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తామన్నారు. గ్రామ సభల ద్వారా నిజమైన అర్హులను ఎంపిక చేయడమే ప్రజా పాలన ఉద్దేశమన్నారు. కుటుంబంలో వ్యక్తిగా మీ కుటుంబ సభ్యుల్లో ఒకరిగా ఉంటూ మీ కష్టాల్లో పాలు పంచుకుంటామని తెలిపారు. రాజకీయాలు ఎన్నికల వరకే ఉంటాయని, ప్రజల అభివృద్ధిలో ఎలాంటి రాజకీయ పంథా అవసరం లేదన్నారు. అందరూ కలసి కట్టుగా ప్రజల అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలన్నారు. గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన సభలో దరఖాస్తులు సమర్పించలేని వారు జనవరి 6 వరకు తమ దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శికి అందజేయాలని, గ్రామంలోని అర్హత గల ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్యారంటీ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి వర్తింపజేసే బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుందని, పథకాల అమలుపై దళారులు, ఇతరులు చెప్పే మాటలు పట్టించుకోవాల్సిన అవసరం లేదని అనవసరమైన అపోహలు పెట్టుకోవద్దన్నారు. ఇప్పటికే ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి రెండు పథకాలను అమలు చేశామని, మిగతా పథకాలను ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం అమలుచేస్తుందని తెలిపారు. ప్రజా పాలనా దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో ఎలాంటి ఇబ్బందులు ఉన్నా అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, కౌన్సిలర్ కిషోర్, కమిషనర్ జానకి సాగర్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- కౌడిపల్లి

ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు గ్యారంటీల ఫారాలను జాగ్రత్తగా నింపి అధికారులకు అందజేయాలని మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గతంలో తెల్ల పేపర్‌పై రాసి ఇస్తే ప్రజల సమస్యలు అర్థం కాక సమస్యలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయని ఇప్పుడు ప్రభుత్వం అన్ని సమస్యలకు ఓకే ఫామ్ తయారు చేయడంతో జాగ్రత్తగా ఫామ్ నింపి అధికారులకు అందజేయాలన్నారు. అన్ని సమస్యలకు ఓకే ఫామ్ నింపడం వల్ల గ్రామస్తుల సమస్యలు తొందరగా పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలు ఆఫీసుల వెంట తిరగాల్సిన పని ఉండదని, వచ్చే నెల 6 వరకు గ్రామ సభల ద్వారా అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు తెలుసుకునే భాగ్యం ప్రభుత్వం కల్పించిందన్నారు. గురువారం కౌడిపల్లి మండలంలోని బూరుగడ్డ, ధర్మసాగర్, భుజరంపేట్, దేవులపల్లి గ్రామాలలో ప్రజా పాలన గ్రామసభలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో ఉండి సమస్యలు అధికారులకు ఇవ్వాలన్నారు. అందుబాటులో లేనివారు ఆందోళన చెందకుండా కుటుంబ యజమాని లేకున్నా సరే వారి దరఖాస్తును నింపి ఇతరులతో అయినా అధికారులకు అందిస్తే సమస్య పరిష్కారం అవుతుందన్నారు. దరఖాస్తుతో పాటు కచ్చితంగా ఇంటి యజమాని ఆధార్ కార్డు కుటుంబంలోని అందరి ఆధార్ కార్డు నెంబర్లు, తెల్ల రేషన్ కార్డు తప్పనిసరిగా ఉంచాలన్నారు. గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన గ్రామ సభలకు మంచి స్పందన రావటం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, తహసిల్దార్ ఆంజనేయులు, ఎంపీడీవో శ్రీనివాస్, సర్పంచ్ వనజ శ్యాంసుందర్, ఎంపిటిసి సత్తయ్య కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు గోపాల్, నాయికోటి లింగం, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్, వైద్య సిబ్బంది, ఆయా శాఖల అధికారులు, సర్పంచులు ప్రజలు పాల్గొన్నారు

నవ తెలంగాణ-హవేలీ ఘనాపూర్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలపై అపోహాలు వద్దని అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందిస్తామని ఎంపీపీ నారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని గంగాపూర్, శమ్నాపూర్, జక్కన్నపేట్, పోచమ్మ రాల్ గ్రామాలలో ప్రజాపాలనపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాపాలన గ్రామ సభలో ముందస్తుగా ప్రజాపాలన కార్యక్రమం ఉద్దేశాన్ని అధికారులు చదివి వినిపించారు. ప్రజలకు ఇచ్చిన మాట మేరకు ప్రభుత్వం ఏర్పడిన మొదటి రోజు నుంచి 6 గ్యారెంటీ పథకాలను అమలు చేసేందుకు చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ నారాయణ, ఎంపీడీవో శ్రీరామ్ ఆయా శాఖల అధికారులు సర్పంచులు లింగం, పద్మ వెంకట్, నాయకులు రాజు, మామిళ్ల సాయిలు పాల్గొన్నారు.

నవతెలంగాణ/తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఐదు గ్యారెంటీ పథకాలకై ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ నర్సింలు సూచించారు. ఐదు గ్యారెంటీ పథకాలకై నిర్వహిస్తున్న ప్రజా పాలనలో భాగంగా గ్రామ సభను నిర్వహించారు. మండలంలోని చెట్లగౌరారంలో జడ్పీ సీఈవో వెంకట శైలేష్ సందర్శించి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ నర్సింలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉదయం నుంచి ప్రారంభమైన గ్రామ సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామ సభలో మొత్తం 200లకు పైగా ధరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రావ్, డిప్యూటీ తహశీల్దార్ కౌశిక, గ్రామ సర్పంచ్ చింతల మమత రవిముదిరాజ్, వ్యవసాయ అధికారిని స్రవంతి, ఏఈవో సచిన్, కార్యదర్శి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ-నిజాంపేట

ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలు అమలులో భాగంగా ప్రజాపాలనా అభయహస్తంను సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఒ జగదీశ్వర చారి, తహసీల్దార్ సురేష్ కుమార్ అన్నారు. మండల పరిధిలోని చల్మెడ, కల్వకుంట, నందిగామ, గ్రామాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గురువారం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలకు లబ్ధిదారులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ , రేషన్ కార్డు అధికారులకు అందజేయాలన్నారు. గ్రామాలలో అర్హులైన వారి నుంచి అభయ హస్తం దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రాజేందర్, ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, చల్మెడ సర్పంచ్ నరసింహారెడ్డి ఎంపీటీసీ బాల్రెడ్డి, కల్వకుంట సర్పంచ్ తమన్నగారి కృష్ణవేణి మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీ అందే ఇందిరా కొండల్ రెడ్డి, నందిగామ సర్పంచ్ లద్ద ప్రీతి, ఎంపీటీసీ సురేష్ కుమార్, , ఉప సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ పార్టీ

- ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలు
- ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్







నవతెలంగాణ-మెదక్

పేదలు, బడుగు బలహీన వర్గాలకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలుస్తుందని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు. గురువారం మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్బంచి 138 ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు బ్రిటీష్ ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ విధానాలను ప్రజల దృష్టికి తీసుకెళ్తూ, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రాజకీయ పార్టీగా కాంగ్రెస్ ఆవిర్భవించిందన్నారు. స్వాతంత్ర్యం సాధించిన పార్టీగా అధికారంలోకి రావడం సుదీర్ఘకాలం భారత దేశాన్ని పరిపాలించడం లాంటి పరిణామాలు చోటు చేసుకున్నాయన్నారు. ఇలా కాంగ్రెస్ పార్టీ అంచెలంచలుగా ఎదుగుతూ ప్రస్తుతం దేశవ్యాప్తంగా బలమైన కేడర్ ఉన్న పార్టీగా కాంగ్రెస్ నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హఫీజ్, మాచవరం సర్పంచ్ సంధ్యారాణి శ్రీనివాస్ చౌదరి, మెదక్ మండల అధ్యక్షులు శంకర్, పట్టణ కౌన్సిలర్లు లింగం, ఆవారి శేఖర్, మాజీ కౌన్సిలర్లు రవి, పోచేందర్, జ్యోతి క్రిష్ణ, కీర్తి రితీష్, గూడూరి అరవింద్, శ్రీనివాస్ రెడ్డి, సాదిక్, మైసస్, మన్సూర్, పద్మ మనోజ్, లల్లూ, హరిత, రమేశ్, సలీం, కిష్టయ్య, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నార్సింగి

కాంగ్రెస్ పార్టీ 138 వ ఆవిర్భావ దినోత్సవాన్ని కాంగ్రెస్ శ్రేణులు మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్, నర్సంపల్లిలో బాలరాజు గౌడ్, శేరిపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు జంగర్ల గోవర్ధన్, జప్తి శివునూర్‌లో గ్రామ పార్టీ అధ్యక్షుడు చాంద్ పాషాలు జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ, రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ హయాంలోనే జరుగుతుందన్నారు. స్వాతంత్ర్యానికి పూర్వమే పార్టీ స్థాపన చేసి, దేశ స్వాతంత్ర పోరాటం జరిపిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ శ్రీధర్ రెడ్డి, ఫిషర్మెన్ ఉపాధ్యక్షుడు సుధాకర్, తదితరులు, నర్సంపల్లిలో బాలరాజు గౌడ్‌తో పాటు మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండీ రఫీఖ్, గ్రామ అధ్యక్షుడు అన్వర్, బీసీ సెల్ రాజేశ్వర్ తదితరులు, శేరి పల్లి గ్రామంలో గోవర్ధన్‌తో పాటు మాజీ సర్పంచ్ కృష్ణా గౌడ్, నాయకులు లక్ష్మి నరసింహులు, చిన్న కృష్ణా గౌడ్, శివ్వోల్ల చంద్రం తదితరులు, జప్తి శివునూర్ లో గ్రామ అధ్యక్షుడు చాంద్ పాషా, గౌస్ పాషా, రుక్మొద్దిన్ పాల్గొన్నారు.

నవ తెలంగాణ-నర్సాపూర్

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డిలు అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద ప్రజలకు మేలు చేయడం కోసమే కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించిందన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ఆరు గ్యారెంటీలను ప్రవేశపెట్టిందన్నారు. ఆరు గ్యారంటీలు ప్రజలకు సక్రమంగా చేరవేసే విధంగా ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు సుహాసిని రెడ్డి, నాయకులు సోమన్నగారి రవీందర్ రెడ్డి, ఎంపీపీ జ్యోతి సురేష్ నాయక్, ఎంపీటీసీ శ్రీనివాస్ గుప్తా, నాయకులు రిజ్వాన్, మహిళా అధ్యక్షురాలు వినోద, శివంపేట మండల అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, ఉదయ్ కుమార్, రషీద్, నరసింహారెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ-కౌడిపల్లి

మండల కేంద్రమైన కౌడిపల్లిలో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యానికి ముందే కాంగ్రెస్ ఆవిర్భావం అయిందని స్వాతంత్ర్యం రావడానికి కాంగ్రెస్ పార్టీ కీలకపాత్ర పోషించిందన్నారు. మొట్టమొదటిసారి కాంగ్రెస్ నాయకులు జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉండి సర్దార్ వల్లభాయ్ పటేల్ కూడా దేశానికి ఎన్నో సేవలు అందించారన్నారు. ఇప్పటివరకు కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో ఉందని, ప్రస్తుతం తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం సంతోషకరమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుచేసి పేదలకు అండగా ఉంటుందన్నారు. ప్రతి గ్రామంలో అధికారులు ఏర్పాటు చేసిన గ్రామసభలతో పేద ప్రజల సమస్యలు తొలుగుతాయన్నారు. కాంగ్రెస్ నాయకులు సయ్యద్ పాషా, కిషన్, రాములు, సురేష్, నర్సింలు, బండప్ప, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

నవతెలంగాణ-వెల్దుర్తి

కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర పోరాటం నుండి నేటి వరకు దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన పార్టీ అని మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణంలో ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, మాజీ అధ్యక్షుడు నరసింహారెడ్డి తలారి మల్లేశంలతో కలిసి కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు బ్యాంకుల జాతీయకరణ పెద్ద పెద్ద పారిశ్రామిక రంగాలు ఏర్పాటు పెద్ద పెద్ద డ్యాములను ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో తలారి అన్వేష్ నరేందర్ రెడ్డి జగ్గ శంకరయ్య మైసయ్య నర్సింలు భాస్కర్ యాదయ్య కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-పెద్దశంకరంపేట

కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని పెద్దశంకరంపేటలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా విలేకరులతో ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఎన్నో పరిశ్రమలు, ఉద్యోగాలు మౌలిక వసతుల కల్పన. అక్షరాస్యత పెంపొందించడం జరిగిందన్నారు. మండల పరిధిలోని బద్దారం మల్కాపురం చిలపల్లి ఆరేపల్లి గ్రామాలలో ప్రజాపాలన కార్యక్రమం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎఫ్ఓ రవిప్రసాద్, తహసీల్దార్ గ్రేసీ బాయ్ . ఎంపీడీవో రఫిక్ ఉన్నిసా, ఆర్ ఐ శరణప్ప మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాయిని మధుసూదన్ సర్పంచులు నాగమణి విఠల్ గౌడ్ అలుగుల సత్యనారాయణ అంజిరెడ్డి నాయకులు నారా గౌడ్ రాజేందర్ గౌడ్ రాములు సాయిలు రవి పాల్గొన్నారు.

నవతెలంగాణ-నిజాంపేట

మండల కేంద్రంలోని కొత్త బస్టాప్ వద్ద కాంగ్రెస్ పార్టీ 139 ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, మండలాధ్యక్షుడు మారుతి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి నేటికి 139 సంవత్సరాలు అవుతుందన్నారు. స్వాతంత్రం, ప్రజాతంత్ర సామ్యవాద సిద్ధాంతాల కోసం పుట్టిన పార్టీ అని, ఆనాడు ముంబైలో స్థాపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీన్, ఎం ఎస్ ఎస్ ఓ మండల ఇన్చార్జి వెల్దుర్తి వెంకట్ గౌడ్, మోహన్ రెడ్డి, ఆకుల బాలయ్య, కన్నాపురం బాగా గౌడ్, అజయ్, పంజా బాబు, సామల మహేష్, భూమా గౌడ్, రాజు, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పాలనతో ప్రజలకు మేలు

నవతెలంగాణ-వెల్దుర్తి



ప్రజా పాలనతో ప్రజలకు మేలు జరుగుతుందని నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి తెలిపారు. ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు చేరే విధంగా గురువారం మండల పరిధిలో మానేపల్లి గ్రామంలో ప్రజా పాలన నిర్వహించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పినట్టుగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలతో ప్రజలకు లబ్ధి చేకూరాలన్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను ఇంటింటికీ అందించాలని కోరారు. ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి మాట్లాడారు ప్రజలు అధైర్య పడకుండా ఉండాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందన్నారు. ప్రతి లబ్ధిదారునికి లబ్ధి చేకూరే దాకా వెన్నంటి ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్ నరసింహారెడ్డి తలారి మల్లేష్ అధికారులు ప్రజా పతినిధులు అనధికారులు పాల్గొన్నారు.

మెదక్ జిల్లాను చార్మినార్ జోన్‌లో చేర్చాలి



నవతెలంగాణ-చిలిపిచేడ్

మెదక్ జిల్లాను రాజన్న సిరిసిల్ల జోన్ నుంచి చార్మినార్ జోన్‌లో కలపాలని మండలంలోని నిరుద్యోగులు కోరారు. ఈ మేరకు అజ్జమర్రి, చిట్కుల్, గంగారం గ్రామాలలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో నిరుద్యోగ యువకులు తహసీల్దార్ ముసాదిక్, ఎంపీడీవో శశిప్రభకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నిరుద్యోగులు మాట్లాడుతూ మెదక్ రాజన్న సిరిసిల్ల జోన్‌లో ఉంటే భవిష్యత్తులో విద్యార్థులు నష్టపోతారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో నర్సాపూర్ సభలో ఇచ్చిన హామీని నెరవేర్చి జిల్లా నిరుద్యోగులకు ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోపాల్ రెడ్డి, పరశురాం రెడ్డి, చిట్కుల్ ఎంపీటీసీ సుభాష్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, నిరుద్యోగ యువకులు తదితరులు పాల్గొన్నారు..

వార్షిక పరీక్షల కోసం సన్నద్ధం



నవతెలంగాణ-వెల్దుర్తి

వచ్చే వార్షిక పరీక్షల సందర్భంగా ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్, ఉదయం సాయంత్రం అదనంగా క్లాసులు తీసుకోవడం జరుగుతుందని ఇంచార్జీ ప్రిన్సిపాల్ బి. నర్సింలు తెలిపారు. డిఐఈఓ ఆదేశాల మేరకు గురువారం శ్రీమతి రాయారావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేశారు. విద్యార్థులు ప్రీ ఫైనల్ , ఇంగ్లీష్ ప్రాక్టికల్, సైన్స్ ప్రాక్టికల్ పరీక్షలు తప్పనిసరిగా రాయాలన్నారు. ఈ సమావేశంలో అధ్యాపకులు మదన్ మోహన్, శ్యాయమయ్య, నాందేవ్, స్వామి, మహేష్ గౌడ్, వందన, నరేష్, బాలకృష్ణ, శ్రీనివాసులు, రేణుకాదేవి నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

అధైర్య పడకండి.. అండగా ఉంటా



నవతెలంగాణ-సిద్దిపేట

అనారోగ్యంతో మృతి చెందిన అజయ్ కుటుంబాన్ని ఎమ్మెల్యే హరీశ్‌రావు గురువారం పరామర్శించారు. ఆ కుటుంబాన్ని ఓదార్చి... అన్ని విధాలా అండగా ఉంటానని మనో ధైర్యాన్ని ఇచ్చారు. అంతకుముందు సిద్దిపేటలో ఫెడరల్ బ్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెడరల్ బ్యాంక్ సిద్ది పేటకు రావడం శుభసూచకమన్నారు. సిద్ది పేటలో అన్ని బ్యాంక్ లు అందుబాటులోకి వచ్చాయన్నారు. విద్యా, సాగు నీటి, వ్యాపార కేంద్రం గా సిద్ది పేట మారిందని అన్నారు. జిల్లాలో 144 బ్రాంచ్ లు, 32 రకాల బ్యాంక్ లు అందుబాటులోకి వచ్చాయనీ, సిద్దిపేట పట్టణం లోనే 50బ్రాంచ్ లు ఉన్నాయనీ అన్నారు. అదేవిధంగా జిల్లా పరిషత్ చైర్ పర్సన్ రోజా రాధా కృష్ణ శర్మ కూతురి నూతన గృహ ప్రవేశం లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. సిద్ది పేట బై పాస్ రోడ్డు హరీష్ రావు నగర్ లో గల శ్రీ లక్ష్మి నృసింహ స్వామి ఆలయం లో నవగ్రహ ప్రతిష్టా కార్యక్రమం లో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గడీల పాలన పోయి ప్రజా పాలన



నవతెలంగాణ కొమురవెల్లి

రాష్ట్రంలో గడీల పాలన పోయి కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో ప్రజాపాలన వచ్చిందని ఆ పార్టీ నాయకులు మహాదేవుని శ్రీనివాస్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరాయి పాలనలో మగ్గిపోతున్న భరతమాత దాస్య శృంకలాలను తెంపి ఈ దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి కాంగ్రెస్ ఆవిర్భవించిందన్నారు. సోనియమ్మ ఇచ్చిన 6 గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి తీరుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పోతుగంటి రవి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ లింగంపల్లి కనకరాజ్, అయినాపూర్ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, లెనిన్ నగర్ సర్పంచ్ సానాది భాస్కర్, సార్ల లింగం,రసూలాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగామ శ్రీకాంత్, చింతల రమేష్, పంజాల మురళి, గొల్లపల్లి శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్, పబ్బోజు రాములు చారి, ఎక్కలదేవి శ్రీనివాస్, ఐలేని గౌడ్, పోతుగంటి యాదగిరి, మాతి కుమారస్వామి, పర్శరాములు, ఉప్పల వంశీకృష్ణ, దువ్వల శ్రీనివాస్, గోదాల నవీన్, సిలువేరుమల్లేశం, లింగంపల్లి శ్రీనివాస్ ,లింగంపల్లి సురేష్ బాలయ్య పాల్గొన్నారు

ప్రజా పాలనకు అపూర్వ స్పందన

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో హామీ ఇచ్చిన ఆరు గ్యారంటీలకు దరఖాస్తు చేసుకోవాలని హుస్నాబాద్ ఎంపీపీ లకావత్ మానస అన్నారు. గురువారం హుస్నాబాద్ మండలంలోని పోతారం ఎస్, మడద గ్రామాలలో ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల దరఖాస్తు స్వీకరణ కార్యక్రమాన్ని ఉదయం ఎనిమిది గంటలకు ఎంపీపీ లకావత్ మానస, ఆర్డీవో బెన్ శలొం, తహసిల్దార్ రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సరోజన గ్రామ సర్పంచ్ బత్తిని సాయిలు, గికురు రాజేశ్వరి తో కలిసి ప్రారంభించారు. దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తహసిల్దార్ రవీందర్ రెడ్డి ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టారు. గ్రామాలలోని ప్రతి కుటుంబం నుండి ఆరు గ్యారంటీల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎంపీడీవో రాఘవేంద్ర రెడ్డి, ఎంపీ ఓ సత్యనారాయణ, ఆర్ఐ రాజు, సిడిపిఓ జయ, వివిధ శాఖల అధికారులు , కాంగ్రెస్ మండల నాయకులు మాజీ సర్పంచ్ మడప జైపాల్ రెడ్డి, బొంగోల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు గ్యారెంటీలలో భాగంగా ప్రజాపాలన అభయహస్తం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని గురువారం సిద్దిపేట అర్బన్ మండలం ఎల్లుపల్లి, కిష్ట సాగర్ గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీల వద్ద ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులను అందించి వాటికి ఏమి జత చేసి ఎలా పూర్తి చేయాలో దరఖాస్తుదారులకు సూచించారు. మహిళలకు పురుషులకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరించారు. స్థానిక ఎంపీడీవో సమ్మిరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి పరశురాం రెడ్డి, ఎంపీ ఓ శ్రీనివాస్ రావు, స్థానిక సర్పంచ్ జయశ్రీ రమేష్, ఏపీఎం చంద్రం, ఐసిడిఎస్ సూపర్వైజర్ మహాలక్ష్మి, పంచాయతీ కార్యదర్శి వినోద్, 3టౌన్ పోలీస్ సిబ్బంది కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు ప్రజా పాలన కార్యక్రమం ద్వారా అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తులు చేసుకోని సద్వినియోగం చేసుకోవాలని హుస్నాబాద్ మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న అన్నారు. గురువారం పట్టణంలోని 15, 20 వ వార్డులలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ రాజకుమార్, చైర్మన్ ఆకుల రజిత ప్రారంభించారు. ఉదయం 8 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, 2 గ,ల నుండి సాయంత్రం 5, గ,ల వరకు దరఖాస్తులు స్వీకరిస్తారని పేర్కొన్నారు. హుస్నాబాద్ పట్టణ ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని సంక్షేమ కార్యక్రమాలకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి సర్వేజన, కమిషనర్ ఎం రాజ్ కుమార్, వైస్ చైర్మన్ ఐలేని అనిత శ్రీనివాస్ రెడ్డి ,మాజీ ఎంపీపీ ఆకుల వెంకన్న, ఐలేని శంకర్ రెడ్డి, యండిఅయూబ్ ,డిటి ఇంచార్జ్ ఆఫీసర్, సాంబరాజు, కిరణ్, అనిత ఆశా వర్కర్, సరిత ఆర్పి, వార్డు ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- గజ్వేల్

పేదలందరికీ న్యాయం చేయాలని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రజాపాలన ముందుకు ఎగాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని ఎనిమిది, 18, నాలుగు, ఒకటి తదితర వార్డుల్లో ఆయన పర్యటించి ప్రజాపాలన దరఖాస్తులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వంలో అనేక సంక్షేమ పథకాలు అందించమని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వం ప్రజాపాలన అందించేందుకు ముందుకు వచ్చిందని తీసుకున్న దరఖాస్తులు సకాలంలో విచారణ జరిపించి పేదలను గుర్తించి వారికి కావలసిన పెన్షన్స్, ఇంద్రమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, గ్యారంటీలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డులో కౌంటర్లు ఏర్పాటు చేశామని తమ తమకు అర్హులైన వారందరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.. గత ప్రభుత్వము కేసీఆర్ అమలు చేసిన పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచినట్లు ఆయన అన్నారు. ప్రతి పథకం పేదవారికి అందిందని అది పార్టీలకతీతంగా అందించినట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్‌చైర్మన్ జకీర్, కమిషనర్ విద్యాధర్ పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిద్ది పేట

అధికారులందరు ప్రజలకు సహకరిస్తూ, సమన్వయంతో పని చేయాలని, ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని 23 వార్డు కౌన్సిలర్ నాయకులు లక్ష్మణ్ ప్రజలను కోరారు. గురువారం వార్డులో ప్రజలకు దరఖాస్తు ఫారాలను అందిస్తూ, వారి నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రజలందరూ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు స్వీకరించే సమయంలో ప్రజల సందేహాలను అధికారులు ఓపికతో తెలి యజేయాలని సూచించారు. వార్డు అర్పిలు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో గురువారం ప్రారంభమైన ప్రజాపాలన కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన వచ్చింది. ఉదయం 8 గంటలకు ఆయా శాఖ అధికారులు మున్సిపల్ పరిధిలో ఉన్న 20 వార్డుల్లో కౌంటర్లు ఏర్పాటు చేశారు. కౌన్సిల్ సభ్యులు కౌంటర్ వద్ద పేదలకు కావలసిన ప్రజాపాలన దరఖాస్తులను అందించారు. ఉదయమే ప్రజాపాలన వేదికల వద్ద ప్రజలు బారులు తీరారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 20 వార్డులు ఉండగా మున్సిపల్ కమిషనర్ విద్యాధర్, మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, వైస్ చైర్మన్ జకీర్ ఆయా వార్డుల్లో ప్రజాపాలన వేదికలను కార్యక్రమాలను పరిశీలించారు. ప్రతి వార్డులో ఐదు నుండి 6 ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశారు. అర్హులైన పేదలందరూ ఐదు గ్యారంటీలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మొదటి వార్డులో కౌన్సిలర్ బొగ్గుల చందు, రెండో వార్డులో కౌన్సిలర్ బాలమణి శ్రీనివాస్ రెడ్డి, మూడో వార్డులో కౌన్సిలర్ మరకంటి వరలక్ష్మి కనకయ్య, నాలుగో వార్డులో కౌన్సిలర్ అర్చన శివకుమార్, ఐదో వార్డులో కౌన్సిలర్ శ్యామల మల్లేశం యాదవ్, ఆరో వార్డులో కౌన్సిలర్ రజిత గౌడ్, ఏడో వార్డులో కౌన్సిలర్ కూరాకుల శ్రీనివాస్, 8వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్మన్ జాకీర్, తొమ్మిదో వార్డులో కౌన్సిలర్ మామిడి విద్యారాన్ని శ్రీధర్, పదో వార్డులో కౌన్సిలర్ రహీమొద్దీన్, 11వ వార్డులో కౌన్సిలర్ గన్ శెట్టి చందనా రవీందర్, 12వ వార్డులో కౌన్సిలర్ అత్తిలి శ్రీనివాస్, 13వ వార్డులో కౌన్సిలర్ సహిన సమీర్, 14వ వార్డులో కౌన్సిలర్ అల్వాల బాలేష్, 15వ వార్డులో స్థానిక కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, 16 వార్డులో భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్, 17వ వార్డులో కౌన్సిలర్ లక్ష్మీ కిషన్ రెడ్డి, 18వ వార్డు మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, 19వ వార్డులో కౌన్సిలర్ గుంటుక శిరీష రాజు, 20వ వార్డు కౌన్సిలర్ గోపాల్ రెడ్డి దరఖాస్తులను పరిశీలించారు.

నవతెలంగాణ-సిద్దిపేట రూరల్

ప్రజలకు సహాయం అందించడమే ప్రజా పాలన అని తహసీల్దార్ సలీం, ఎంపీడీవో కుమారస్వామి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం గురువారం సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని బుస్సాపూర్, చిన్న గుండవెల్లి, బండ చర్లపల్లి, రాంపూర్ గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ప్రజాపాలనను సద్వినియం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు సదాశివారెడ్డి, వీణ దశరథం, బిక్షపతి, ఎంపిటిసి ఎల్లం, అధికారులు బాలయ్య విజయనిర్మల, చారి ,శ్రీధర్ రెడ్డి, హరిప్రసాద్, చంద్రమౌళి, పాల్గొన్నారు.















దరఖాస్తు గడువు నెల రోజులు పొడిగించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్లస్వామి



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలనలో భాగంగా ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తు గడువు తేదీని ఈనెల 28 నుండి జనవరి 6 తేదీ వరకు మాత్రమే నిర్ణయించడం సరికాదని, నెలరోజుల గడువు పొడిగించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బండ్ల స్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు కావాల్సిన ఆరు గ్యారెంటీలకు నిర్ణీత గడువు ప్రకటించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, దరఖాస్తు ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగించాలన్నారు. రాజకీయ జోక్యం లేకుండా అర్హులు అయిన పేదలకు అందే విధంగా చూడాలన్నారు. ప్రభుత్వం నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొంటున్నప్పటికి అధికారులు మాత్రం ఈనెల 28 నుండి జనవరి 6 తారీకు వరకు మాత్రమే దరఖాస్తులు స్వీకరించబడతాయని చెప్పడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ఒక్కో గ్రామపంచాయతీలో ఒకరోజులో దరఖాస్తులు స్వీకరించడం సాధ్యం కాదన్నారు. వృద్ధులకు వెంటనే పింఛన్ అందించాలన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కొమురవెల్లి

కొమురవెల్లి గ్రామంలో ఇటీవల జంపాల సుజాత అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకొని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు గురువారం కాంగ్రెస్ నాయకులు మహాదేవుని శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందజేశారు. తల్లి మరణంతో అనాథలైన ముగ్గురు పిల్లలను ఆదుకుంటామని భరోసా కల్పించారు. కార్యక్రమంలో కొమురవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు పోతుగంటి రవి, కొమురవెల్లి ఎంపిటిసి 1 లింగంపల్లి కవిత కనకరాజ్ పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ వేడుకలు



నవతెలంగాణ-దుబ్బాక

కాంగ్రెస్ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు.గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని బస్టాండ్ ఎదుట కాంగ్రెస్ దుబ్బాక మున్సిపల్ అధ్యక్షుడు నర్మేట ఏసురెడ్డి కాంగ్రెస్ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిద్ది పేట జిల్లా ఉపాధ్యక్షులు అనంతుల శ్రీనివాస్, కాంగ్రెస్ దుబ్బాక మండల అధ్యక్షుడు కొంగరి రవి,ఉపాధ్యక్షుడు కద్దూరి నరేందర్ రెడ్డి,దుబ్బాక మున్సిపల్ జనరల్ సెక్రెటరీ మంద శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఇస్తారిగల్ల మల్లేశం,దాసారం లక్ష్మి, సీనియర్ నాయకులు మట్ట కిషన్ రెడ్డి,తోట్ల చంద్రం, వడిచర్ల వెంకటేశం, సత్తు శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-అక్కన్నపేట

కాంగ్రెస్ ప్రభుత్వం అట్టహాసంగా ప్రారంభించిన ప్రజాపాలన కార్యక్రమాన్ని గురువారం అక్కన్నపేట కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. అక్కన్నపేట మండల కేంద్రంతో పాటు గొల్లకుంట, పంతులుతండా, కేష్ నాయక్ తండాలో కాసేపు ప్రజలతో మాట్లాడారు. మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఏవైతే 6 గ్యారంటీలు కచ్చితంగా అమలు చేస్తామని హామీ ఇచ్చిందో దాన్ని నెరవేర్చుకోవడం ఆనందదాయకమన్నారు. ఈ పథకాలు అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి లభిస్తాయని భరోసా కల్పించారు. కార్యక్రమంలో అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ బండి కుమారస్వామి, హుస్నాబాద్ నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ మంద పరశురాం, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాండ్రాల దాము,బీసీ సెల్ అధ్యక్షులు చింతల బాలరాజు, ఎస్టీ సెల్ అధ్యక్షులు కరెంటోతూ రవి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు పత్తిపాక త్రిమూర్తి, నాయకులు చొక్కం గణేష్, రవి నాయక్ కుక్కల సంపత్ తదితరులు పాల్గొన్నారు.

హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం



నవతెలంగాణ-చేర్యాల

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. ప్రజాపాలనలో భాగంగా గురువారం చేర్యాల పట్టణంలోని అన్ని వార్డులలో నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చినప్పటినుండి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే తూచా తప్పకుండా అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని అన్నారు.ఆరు గ్యారంటీల పథకాలను వందరోజులలో అమలు చేస్తూ అర్హులైన వారందరికీ ఈ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.తెలంగాణలో కేసీఆర్ నియంత,గడీల పాలన పోయి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా పాలన వచ్చిందని అన్నారు. కార్యక్రమంలో జడ్పి ఫ్లోర్ లీడర్ గిరి కొండల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కొమ్ము నర్సింగరావు,పుర్మ ఆగం రెడ్డి,కౌన్సిలర్లు చెవిటి లింగం,తుమ్మలపల్లి లీల సంజీవులు, ఉడుముల ఇన్నమ్మ భాస్కర్ రెడ్డి, సందుల సురేష్, ముస్త్యాల తారా యాదగిరి, జనగామ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజు యాదవ్, ఎండీ ఖాజా ,నీలం సన్నీ,దాసరి శ్రీకాంత్,సాయి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ కన్న కలలను సాధించుకుందాం







నవతెలంగాణ-సిద్దిపేట

ఇందిరాగాంధీ కన్న కలలను సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సాధించుకుందామని సిద్దిపేట డీసీసీ అధ్యక్షుడు తూముకుంట నర్సారెడ్డి అన్నారు. గురువారం జిల్లా కార్యాలయంలో కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలోనే దేశం అభివృద్ధి చెందిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. ధనిక రాష్ట్రమని చెప్తూ మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి తీసుకెళ్ళి ప్రజల నెత్తిపై పెను భారాన్ని మోపారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ, పట్టణ అధ్యక్షులు అత్తు ఇమామ్, నాయకులు గంప మహేందర్, ముద్దం లక్ష్మి ,జీవన్ రెడ్డి ,వంటేరు నరేందర్ రెడ్డి, నాయిని నరసింహారెడ్డి, మార్క సతీష్ గౌడ్, దాసరి రాజు, గయాజుద్దీన్, మజార్ మాలిక్, మధు, రాశేద్, వహాబ్ అజ్మత్, హర్షద్, కాజా తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-దౌల్తాబాద్

సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో కాంగ్రెస్ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి మాజీమంత్రి చెరుకు ముత్యంరెడ్డి తనయుడు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తోందన్నారు. లబ్ధిదారులకు గ్యారంటీలు అందేలా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ అధ్యక్షులు కనకయ్య, దౌల్తాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పడాల రాములు, కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మద్దెల స్వామి, మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు బండారు లాలు, మాజీ సర్పంచులు భద్రయ్య, ఆది వేణుగోపాల్ నాయకులు దాకోళ్ల ఆంజనేయులు గౌడ్, బ్యా గరి రాజు, తలారి మహేష్(ఏసు), అల్వాల సత్యనారాయణ, ఆనంద్, గొల్ల మహేష్, అల్వాల నర్సింలు, గౌస్ ,కుమ్మరి శ్రీనివాస్, మరికంటి మల్లయ్య, ఉప్పరపల్లి శ్రీనివాస్ చారి, పంచమి గణేష్ ,నాగరాజు, బందెల రామస్వామి, అన్నా రెడ్డి గారి సంపత్ రెడ్డి, రతన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మర్కుక్

కాంగ్రెస్ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండల కేంద్రంతో ఆయా గ్రామంలో ఆ పార్టీ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్, ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, దామరకుంట గ్రామ శాఖ అధ్యక్షులు పత్తి నర్సింలు యాదవ్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బబ్బురి మల్లేశం గౌడ్, ప్రధాన కార్యదర్శి నక్క రమేష్ యాదవ్, కార్యదర్శి పత్తి శంకర్ యాదవ్, యూత్ అధ్యక్షులు శ్యాంప్రసాద్ గౌడ్, యూత్ ఉపాద్యాక్షులు ఆనంద్ యాదవ్, కార్యదర్శి పరమేశ్ చారి, పార్టీ ఉపాధ్యక్షులు బక్కల ప్రభు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లింగ ప్రసాద్, లింగ అఖిల్, బాబు, సీనియర్ నాయకులు పత్తి ఆంజనేయులు యాదవ్, మంతూరి సత్యనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, తదితరులున్నారు.

నవతెలంగాణ-హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించి 138 సంవత్సరాలు గడిచిన సందర్భంగా హుస్నాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల పేదలకు ఇల్లు, దళిత గిరిజనులకు పోడు భూములు, ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ అమలు చేయడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఈరోజు నుంచే ప్రారంభించడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే చెప్పినట్టుగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీల పథకాలను రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరాలని అన్నారు. ప్రతి ఒక కాంగ్రెస్ కార్యకర్త ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు పరిష్కరించి వెంటనే వారికి కాంగ్రెస్ పార్టీ పథకాలను ఇంటింటికీ అందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తప్పెట శంకర్, నాయకులు అనరాజు నాగరాజు, చెలికాని యాదగిరి,జంగిటి శ్రీనివాస్, శివప్రసాద్, కనకయ్య,బాగు శ్రీకాంత్ యాదవ్,బాలయ్య తదితరులు పాల్గొన్నారు.





టీచర్ నరేందర్‌కు రాష్ట్రస్థాయి గౌరవం



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రంలో పలు రంగాలలో 2023 సంవత్సరానికి అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ఎంపిక చేసి, సినీ గానలహరి, జాతీయ సాహితీ ప్రతిభా కళా సేవా పురస్కారాలను ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్‌వారు గురువారం హైదరాబాద్‌లోని శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్‌లో అందజేశారు. ఉత్తమ గురువుల విభాగంలో జగదేవ్ పూర్ కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్న నరేందర్‌కు అత్యుత్తమ విద్యా రత్న అవార్డు ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు.. అదే పాఠశాలలో 8 వ తరగతి చదువుతున్న తన పెద్ద కూతురు లలితావాణి భరత నాట్య విభాగంలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచి నంది అవార్డు దక్కించుకుంది. ఈ సందర్భంగా ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీమతి ఇందిరా ప్రదానం కార్యదర్శి విల్సన్ సినీ నటుడు నిర్మాత పసునూరి శ్రీనివాసులు , సినీ నటుడు గౌతమ్ రాజు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో అన్నీ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారిని ప్రతి సంవత్సరం ఘనంగా సన్మానించడం మా అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. అందరూ ప్రతిభను కనబర్చి బాధ్యతలను సక్రమంగా నిర్వహించి మన సమాజాన్ని దేశాన్ని అన్నీ రంగాలలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు నాగేశ్వరం శంకర్, యువజన విభాగం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కృష్ణంరాజు, ఇంకా పలువురు గొప్ప గాయనీ గాయకులు పాల్గొన్నారు.

పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరించిన హరీశ్‌రావు



నవతెలంగాణ-సిద్దిపేట

జిల్లా పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను ఎమ్మెల్యే హరీశ్ రావు గురువారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్, ప్రచార కార్యదర్శి ముదిగొండ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బూర మల్లేశం, ఉపాధ్యక్షులు జోగు బిక్షపతి, పట్టణ పద్మశాలి సమాజం అధ్యక్షులు కాముని రాజేశం, గుండు భూపేష్, రవితేజ, విట్టల్, స్వామి, వైకుంఠం, సిరిసిల్ల బాలకిషన్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-చిన్నకోడూరు

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీ సీఈవో రమేష్ అన్నారు. చిన్నకోడూరు మండల పరిధిలోని అల్లీపూర్, కిష్టాపూర్ గ్రామాలలో గురువారం నిర్వహిస్తున్న 6 గ్యారంటీలతో కూడిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా దరఖాస్తులు స్వీకరించే సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా పంచాయతీ కార్యదర్శులు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దరఖాస్తుదారులు దరఖాస్తు నింపడానికి సహకరించాలని, ఇతర సమస్యలు పై దరఖాస్తు వచ్చిన ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ జయలక్ష్మి, ఎంపిడిఓ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

అందరి నుంచి దరఖాస్తులు స్వీకరిస్తాం



నవతెలంగాణ-మిరుదొడ్డి

ప్రజలు ఎలాంటి ఇబ్బంది కలకుండా వారి వారి గ్రామాల్లోనే గ్రామ సభలను ఏర్పాటు చేసి, అందరి వద్ద నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని ఎంపీపీ గజ్జల సాయిలు, జెడ్పీటీసీ లక్ష్మీ లింగంలు తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభయ హస్తం పథకాల కోసం కొండాపూర్, ధర్మారం, లక్ష్మీ నగర్ గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారులుగా తహసిల్దార్ గోవర్ధన్, ఎంపీడీవో రాజిరెడ్డిలు రెండు టీములుగా విడిపోయి ప్రతి గ్రామంలో దరఖాస్తులను స్వీకరించారు. ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రజా పాలనలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-చేర్యాల

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమం గురువారం చేర్యాల పట్టణ కేంద్రం తోపాటు మండల పరిధిలోని పలు గ్రామాలలో అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు తమ దరఖాస్తులను అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ డి. ఓబులేష్, ఇంచార్జి ఎంపీడీవో మహబూబ్ అలీ,మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్రకుమార్, చైర్ పర్సన్ అంకుగారి స్వరూప రాణి, కౌన్సిలర్లు, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

చింతా ప్రభాకర్ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న మంత్రి



నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి పట్టణంలోని 3వ వార్డులో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఆరోగ్య పరిస్థితిని మంత్రి అడిగి తెలుసుకున్నారు. కొంత సేపు చింతా ప్రభాకర్, దామోదర్ మధ్య ఆసక్తికర సంభాషణ జరిగింది.

ఉత్తమ విద్యారత్న పురస్కారం ప్రదానం



నవతెలంగాణ-మునిపల్లి

ఇందిర ఆర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునిపల్లి మండలం మల్లారెడ్డిపేట ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ప్రవీణ్ కుమార్‌కు 2023 సంవత్సరానికి గాను ఉత్తమ విద్యారత్న పురస్కారం లభించింది. త్యాగరాయ గాన సభ చిక్కడపల్లిలో గురువారం పురస్కారాన్ని సినీ రాజకీయ ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యారత్న పురస్కారం లభించడం పట్ల ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

నేడు ఎమ్మెల్యే జీఎంఆర్ చెక్కుల పంపిణీ



నవ తెలంగాణ జిన్నారం

జిన్నారం మండల పరిధిలో శుక్రవారం నిర్వహించే లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుతున్నట్లు తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. కల్యాణలక్ష్మి షాదీముబారక్, వర్షాలకు ఇండ్లు కూలిన లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేశారు.

నేడు డయల్ యువర్ డీఎం

నవతెలంగాణ - సిద్దిపేట

సిద్దిపేట, దుబ్బాక పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు బస్సులకు సంబంధించిన ఎలాంటి సమస్యలు, సూచనలు ఉన్నా నేడు ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఫోన్ చేసి తెలపాలని డిపో మేనేజర్ సుఖేందర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ మీ సమస్యలు, సలహాలు కొరకు చరవాణి 9959226271 నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి

- జనవరి 1 నుంచి 31 వరకు ఆపరేషన్ స్మైల్
- అదనపు ఎస్పీ మహేందర్





నవతెలంగాణ - మెదక్

బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలని అదనపు ఎస్పీ మహేందర్ పేర్కొన్నారు. గురువారం ఆపరేషన్ స్మైల్ నిర్వహణ గురించి ఉమెన్ సేఫ్టీ వింగ్ అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పద్మజ అన్ని జిల్లాల పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ ఎస్.మహేందర్, మెదక్ జిల్లా ఆపరేషన్ స్మైల్ పోలీస్ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. హైదరాబాద్ ఉమెన్స్ సేఫ్టీవింగ్ అడిషనల్ డీజీ పద్మజ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 2024 జనవరి 1 నుండి 31 వరకు ఆపరేషన్ స్మైల్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. 18 సంవత్సరాలలోపు బాలబాలికలు తప్పిపోయిన, వదిలి వేయబడిన, కార్మికులుగా ఉన్నట్లయితే అలాంటి వారి సమాచారం సేకరించి, రక్షించి వారి తల్లిదండ్రులకు అప్పగించాలన్నారు. బలవంతంగా ఎవరినైనా బిక్షాటన చేయించిన వారిపై, వెట్టి చాకిరి చేయించిన వారిపై తగిన క్రిమినల్ కేసులు నమోదు చేసి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇప్పటివరకు జరిగిన ఆపరేషన్ స్మైల్, ఆపరేషన్ ముస్కాన్, ద్వారా డిపార్ట్మెంట్‌కు మంచి పేరు వచ్చిందన్నారు. ఈసారి అధికారులు సిబ్బంది వివిధ డిపార్ట్మెంట్ అధికారులతో కలసి సమన్వయంతో విధులు నిర్వహించి రాష్ట్రానికి పోలీస్ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. అలాగే తప్పిపోయిన పిల్లలను వెతికి పట్టుకొని తల్లిదండ్రులకు అప్పగించి వారి కడుపుకోత తీర్చాలని సూచించారు. మెదక్ జిల్లా నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా అదనపు ఎస్పి అడ్మిన్ మహేందర్ మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఆపరేషన్ స్మైల్-గురించి మెదక్ జిల్లాలో డివిజన్ల వారీగా రెండు టీమ్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ టీం జనవరి 1 నుంచి 31 వరకు విధులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఒక్కొక్క డివిజన్ కు ఒక్క ఎస్ఐ, నలుగురు సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. వీరందరూ కలసి వివిధ డిపార్ట్మెంట్ అధికారుల సమన్వయంతో మెదక్ జిల్లాలో తప్పిపోయిన బాలురు, బాలికలు చైల్డ్ లేబర్లను గుర్తించి వారి బంధువులకు అప్పగించడం, ఎవరూ లేనిచో హోంకు పంపించడం జరుగుతుందని తెలిపారు. బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన గురించి ప్రజలందరూ సహకరించాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులతో పని చేయిస్తున్నా, వెట్టిచాకిరి చేయిస్తున్నా వెంటనే డయల్ 100 లేదా మెదక్ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్ 871265888 ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

ప్రజా పాలనలో పేదప్రజలకు లబ్ధి

- పార్టీ జెండా ఆవిష్కరించిన డీసీసీ కార్యదర్శి ఏలూరి కమలాకర్



నవతెలంగాణ-మిరుదొడ్డి/దుబ్బాక రూరల్

కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ప్రజా పాలన కార్యక్రమంతో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుందని డీసీసీ కార్యదర్శి ఏలూరి కమలాకర్, దుబ్బాక మండల కిసాన్ సెల్ అధ్యక్షులు అందే రాజీ రెడ్డిలు తెలిపారు. అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ కార్యదర్శి ఏలూరి కమలాకర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దేశం అభివృద్ధి చెందిందన్నారు. బీఆర్ఎస్ పాలనలో కేవలం ఆ పార్టీ కార్యకర్తలకే దళిత బంధు, బీసీ బంధు పథకాలు ఇచ్చి అర్హులైన పేద ప్రజలను మోసం చేసిందన్నారు. కానీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను సామాన్య ప్రజలకు అందేలా పని చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ఇందిరాగాంధీ కన్న కలలను త్వరలోనే తెలంగాణలో సీఎం రేవంత్ రెడ్డితోనే అమలు చేసుకుందామన్నారు. ఎన్నో పోరాటాలు, అమరుల త్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను మాజీ సీఎం కేసీఆర్ అప్పుల్లోకి తీసుకొచ్చి పుట్టిన బిడ్డపై రూ.1.50 లక్షల భారం మోపారని మండిపడ్డారు. తెలంగాణలో తొమ్మిదిన్నర యేళ్ల రజాకార్ల పాలన చేసి రాష్ట్ర ప్రజలను కేసీఆర్ ఆగం చేశారన్నారు. త్వరలోనే కేసీఆర్ కుటుంబాన్ని సీఎం రేవంత్ రెడ్డి చర్లపల్లి జైలుకి పంపడం ఖాయమన్నారు. ప్రజపాలనతో రాష్ట్ర ప్రజలకు కావాల్సిన ఆరు గ్యారెంటీ పథకాలు తప్పకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నేరవేరుస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు చేసే అసత్య ప్రచారాలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిప్పి కొట్టి, ప్రజలకు అసలు విషయాలను తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వెంకట్ బాలసగౌడ్, కార్యకర్తలు ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించాలి



నవతెలంగాణ-మద్దూరు

అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని మద్దూరు ధర్మారం, లద్నూరు, మర్మముల, దూల్మిట్ట, మండలంలోని దూల్మిట్ట, లింగాపూర్, గ్రామాలలో ప్రజా పాలనలో మహాలక్ష్మి రైతు భరోసా, గృహలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలపై గ్రామ సభలను జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమ మల్లేశంలు ప్రారంభించారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రజాపాలనలో అర్హులైన లబ్దిదారులను అధికారులు గుర్తించి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని ఆయన కోరారు. ప్రతి ఒక్కరు జనవరి ఆరో తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి రాధిక, తహసిల్దార్లు అనంతరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, సర్పంచులు జనార్దన్ రెడ్డి, దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి, సుందరగిరి స్రవంతి పరుశరాములు గౌడ్, జీడీ కంటి సుదర్శన్, ఊట్ల రవీందర్ రెడ్డి, ముక్క కనకయ్య, ఎంపీటీసీలు బొప్ప కనకమ్మ నాగయ్య, గుజ్జుక సమ్మయ్య, నందన బోయిన నర్సింలు, గూళ్ల సత్య కళ ఆనందం, ఆర్ఐ రమేష్, పంచాయతీ కార్యదర్శులు గద్ద వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, అశోక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ-గజ్వేల్

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలో ప్రారంభమైన పప్రజాపాలనను సద్వినియోగం చేసుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు కోరారు. కొమటిబండ, రంగంపేట్, మక్తామాసన్ పల్లి, బంగ్లవేంకట పూర్ గ్రామాలలో గురువారం అభయ హస్తం సెంటర్ వద్ద ఆరు గ్యారంటీలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి, వేణులు మాట్లాడుతూ జిల్లాలోని 499 గ్రామపంచాయతీలు, ఐదు మున్సిపాలిటీల్లోని 114 మున్సిపల్ వార్డుల్లో జనవరి 6వ తేది వరకు మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాల కోసం ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించేందుకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. జిల్లాలోని ప్రతి ఎంపీడీవో, తహసీల్దార్, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీల వారీగా కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. గజ్వేల్ నియోజకవర్గానికి గజ్వేల్ ఆర్డీవో బన్సీలాల్‌ను ప్రత్యేక అధికారిగా నియమించారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ప్రభుత్వం అధించే పథకాలను సద్వినియోగం చేసుకొవాలని కోరారు.

ఆరు గ్యారంటీలు ప్రజలకు అందేలా చూడాలి

- దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



నవతెలంగాణ-తొగుట

ఆరు గ్యారంటీ పథకాలను అధికారులు ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 139వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాటా ్డుతూ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని ప్రభుత్వం అధికారికంగా ప్రారం భించడం గర్వకారణమన్నారు. నియోజకవర్గ ప్రజలు ప్రజా పాలనను కోరుకుని, ప్రజా ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు మీ అందరికీ మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతు న్నామన్నారు. ఇచ్చిన హామీకి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం రోజునే అభయహస్తం ఆరు గ్యారంటీల ఫైలుపై తొలి సంత కం చేయడం కాంగ్రెస్ పార్టీకి, ప్రభుత్వానికి గర్వకార ణమన్నారు. చివరి వరుసలో ఉన్న పేదవారికి సంక్షేమ పథ కాలు అందినప్పుడే ఈ రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, కిసాన్ సేల్ అధ్యక్షుడు శ్రీనకర్ రెడ్డి,టీపీసీసీ ఫిషర్మెన్ రేపాక తిరుపతి ముదిరాజ్, అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ సేవాదళం గ్రామ అధ్యక్షులుగా నాగులు



నవతెలంగాణ-రాయపోల్

కేసిఆర్ సేవాదళం రామారం గ్రామ కమిటీ నూతన అధ్యక్షులుగా రామారం గ్రామానికి చెందిన జొన్నోజి నాగులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నాగులు మాట్లాడుతూ రామారం గ్రామ కేసీఆర్ సేవా దళం నూతన అధ్యక్షులుగా తతను ఎంపిక చేసినందుకు ఆర్టిఐ కమిషనర్ అమీర్, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డిలకు, సహకరించిన పార్టీ పెద్దలకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. రాయపోల్ మండల వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలు విస్తృతంగా ప్రచారం చేసి, పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

మండల ప్రత్యేక అధికారి కౌశల్యదేవి

నవతెలంగాణ-మర్కుక్

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మర్కుక్ మండల ప్రత్యేక అధికారి, డిఆర్డీవో కౌసల్యా దేవి అన్నారు. గురువారం మండల పరిధిలోని అంగడికిష్టాపూర్, కాశిరెడ్డిపల్లి, చేబర్తి, కర్కపట్ల, గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా పాలనకార్యక్రమంలో సంక్షేమ పథకాల దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల ప్రత్యేక అధికారి కౌసల్యా దేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, సర్పంచులు దుద్దెడ లక్ష్మీ రాములు గౌడ్, ఎర్రబాగు అశోక్, గాజే నర్సింలు, అప్పాల స్వరూప మల్లేశం, ఉప సర్పంచులు స్వామి, కొండల్ రెడ్డి, ఏఈ సుదీర్, ఏవో నాగేందర్ రెడ్డి, ఓసీ రాజు, సీఈ రాజు, జగన్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల ఉపాధ్యక్షులు ర్యాకం యాదగిరి, కాశిరెడ్డిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేశం, గోవర్ధన్ రెడ్డి, ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

ప్రజాపాలనను ప్రారంభించిన ఆర్డీవో



నవతెలంగాణ-సిద్దిపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆర్డిఓ రమేష్ బాబు 11వ వార్డులో గురువారం ప్రారంభించారు. ముందుగా సీఎం సందేశాన్ని చదివి వినిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలలో ప్రజలకు ఏది అవసరం అవుతుందో వాటిని ఫారంలో నింపి మీ వార్డులో ఉన్న అధికారులకు ఇవ్వాలని సూచించారు. ప్రజలకు ఏదైనా సందేహాలు ఉంటే ప్రతి వార్డులో ఏర్పాటు చేసిన కౌంటర్ల వద్ద ఉన్న అధికారులను కానీ, సిబ్బందిని కానీ అడిగి తెలుసుకుని వారి చేత దరఖాస్తును నింపించుకోవాలని తెలిపారు. జనవరి ఆరవ తేది వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్, వార్డు కౌన్సిలర్ దాసరి భాగ్యలక్ష్మి శ్రీనివాస్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలను వినియోగించుకోవాలి



నవతెలంగాణ-జగదేవపూర్

ప్రతి ఒక్కరూ ఆరు గ్యారంటీలను వినియోగించుకోవాలని ఎంపీపీ బాలేశం గౌడ్ అన్నారు. మండలం పరిధిలోని అలిరాజపేట గ్రామంలో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపిపి బాలేశం, జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఆరు గ్యారంటీలకు అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ లక్ష్మీ చంద్రశేఖర్ రెడ్డి, ఎంపిటిసి రమ్య రవి, మాజీ పశుసంవర్ధక శాఖ జిల్లా డైరెక్టర్ జనార్దన్ రెడ్డి, వార్డు సభ్యులు గ్రామ శాఖ అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్ పల్లి గ్రామానికి చెందిన బోనాల కిషన్ అనే రైతుకు చెందిన పాడి గేదే విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. గ్రామ ఎంపీటీసీ బోనాల రంగం తెలిపిన వివరాల ప్రకారం రైతు పొలంలో గురు వారం నీరు త్రాగడానికి వెళ్లిన గేదే పక్కనే ఉన్న విద్యుత్ స్తంభానికి ప్రమా దవశాత్తు తాకడంతో విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతి చెందిన పాడిగేదే విలువ సుమారు రూ.80 వేలు ఉంటుందని తెలిపారు.

గ్యారంటీల అమలు కోసం దరఖాస్తుల స్వీకరణ



నవతెలంగాణ-నంగునూరు

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలనలో ఆరు గ్యారంటీల అమలు కోసం గురువారం దరఖాస్తులు స్వీకరించారు. నంగునూరు మండలంలోని రాజగోపాల్ పేట, అక్కెనపల్లి, నంగునూరు, ముండ్రాయి గ్రామాల్లో అర్హుల నుంచి దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు. జిల్లా శిశు సంక్షేమ అధికారి, నంగునూరు మండల స్పెషల్ ఆఫీసర్ కె.రాం గోపాల్ రెడ్డి, ఎంపీడీవో వేణుగోపాల్, తహశీల్దార్ అనిల్ కుమార్, రాజగోపాల్ పేట ఎస్సై మోహన్ రెడ్డి, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సొసైటీ చైర్మన్ కోల రమేష్ గౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు పర్యవేక్షించారు. ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణకు ముందు ప్రభుత్వ సందేశం వినిపించి కార్యక్రమాలను ప్రారంభించారు. వసతులు కల్పించాలని ఆదేశించినప్పటికీ చాలా చోట్ల విఫలమయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ప్రతి మనిషిలో పరమాత్మను చూడాలి



నవతెలంగాణ-చేర్యాల

ప్రతి జీవి సేవను పరమాత్మ సేవగా భావించి సర్వ ప్రాణి సేవను మాధవ సేవగా చేయాలని అప్పుడే మానవ కళ్యాణం జరగుతుందని శ్రీ శ్రీ త్రిదండి దేవ నాథ జీయర్ స్వామి అన్నారు. చేర్యాల పట్టణ కేంద్రంలోని అతి పురాతన దేవాలయం అయిన వేణుగోపాల స్వామి దేవాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం వీలు చేసుకుని దేవాలయాలను సందర్శించితే మానసిక శారీరక బలం చేకూరుతాయని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన అర్చకులు శేషా చార్యులు, రాజుస్వామి అశేష భక్త బృందం పాల్గొన్నారు.

గజ్వేల్‌లో స్టేట్ కబడ్డీ మీట్ కోసం సిద్దిపేట జిల్లా టీం సెలెక్షన్స్



నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్‌లో జనవరి 11 నుండి 14 వరకు నిర్వహించనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి కబడ్డీ మీట్ కోసం గజ్వేల్ ఐఓసీ వెనుక గ్రౌండ్‌లో సిద్దిపేట జిల్లా బాలబాలికల కబడ్డీ క్రీడాకారుల టీం సెలెక్షన్స్ చేసినట్లు జిల్లా అధ్యక్షులు చిన్న నేతి సంతోష్ కుమార్, ప్రధానకార్యదర్శి కుంటనోళ్ల శివకుమార్ తెలిపారు. గురువారం జిల్లా లోని అన్ని మండలాలనుండి బాలుర నుండి 150 కబడ్డీ క్రీడాకారులు బాలికల 60 మంది క్రీడాకారులు పాలుగొన్నారని వారి నుండి బాలబాలికల రెండు టీం లను సెలెక్ట్ చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో కబడ్డీ మహిళా విభాగం అధ్యక్షురాలు దండుగుల రాజ్యలక్ష్మి జిల్లా సలహాదారులు దేశబోయిని నర్సింహులు జిల్లా కోశాధికారి కుంట సత్యం, ఉపాధ్యక్షులు సంపంగి రాజు, జాయింట్ సెక్రటరీ మహేష్, నరేంద్రబాబు, శ్రీకాంత్, అసోసియేషన్ సభ్యులు బాబు, బాలకృష్ణ, అరవింద్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు షూ,టై బెల్ట్‌ల పంపిణీ



నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల మండలం నాగపురి గ్రామం ఎస్సి కాలనీలోని ఎంపీపీ ఎస్ పాఠశాలలోని 20 మంది విద్యార్థులకు గురువారం సంఘ సేవకులు అందె అమల-విజయ్ కుమార్ దంపతులు షూ, టై, బెల్ట్‌లను పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాపు రెడ్డి, సర్పంచ్ బండమీది సంతోషి కర్ణాకర్,కడవేరుగు స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఎస్ఎంసి ఛైర్మెన్ రాజు, జాన్, ఉపాధ్యాయులు శ్రీనివాస్,ఆర్పీ రవీందర్ పాల్గొన్నారు.

సొసైటీ బలోపేతనికి కృషి చేయాలి



నవతెలంగాణ-తొగుట

రైతులు సొసైటీని బలోపేతం చేయడానికి కృషి చేయాలని చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సొసైటీ కార్యాలయంలో డైరెక్టర్ లతో కలిసి సర్వ సభ్య సమావేశం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సొసైటీలో ఎరువులు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులంరు సకాలంలో రుణా లను చెల్లించి సొసైటీ అభివృద్ధి కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ కుర్మ యాదగిరి,సీఈఓ గంగా రెడ్డి,డైరెక్టర్లు లింగాల నర్సవ్వ,చెప్యాల నారాయ ణ రెడ్డి,లంబాడి కిష్ణ,జీడిపల్లి అంజయ్య,ఎన్నం మహిపాల్ రెడ్డి,పడిదం శ్రీనివాస్ రెడ్డి,చింతమడక శ్రీధర్,ఆల్వాల కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణ

నవ తెలంగాణ కొండపాక

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆరు గ్యారెంటీ ల లబ్ధిదారుల ఎంపిక కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురువారం ప్రారంభమైంది. కొండపాక మండలం మర్పడగ, రాంపల్లి గ్రామాల్లో ప్రారంభం కాగా కుకునూరుపల్లి మండలంలో కుకునూరు పల్లి, ముద్దాపూర్ గ్రామాల్లో దరఖాస్తులు స్వీకరించారు. మర్పడగ గ్రామంలో స్పెషల్ ఆఫీసర్ అమీనా, తహసిల్దార్ చల్ల శ్రీనివాస్ , ఎంఈఓ శ్రీనివాసరెడ్డి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు లబ్ధిదారులతో మాట్లాడి సందేహాలను తీర్చారు. ప్రతి కుటుంబము పథకాల కోసం దరఖాస్తు చేసుకోవాలని జనవరి 6 వరకు గ్రామపంచాయతీలో తీసుకోవడం జరుగుతుంద న్నారు. మర్పడగ సర్పంచ్ రజిత రాజిరెడ్డి, ఎంపీటీసీ ఆంజనేయులు పలువురు నాయకులు పాల్గొన్నారు. కొండపాకలో ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని సర్పంచ్ చిట్టి మాధురి ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాంరెడ్డి ఉప సర్పంచ్ భాస్కర్ తదితరులు ఉన్నారు. కుకునూరుపల్లిలో గ్రామ సర్పంచ్ పోల్కంపల్లి జయంతి నరేందర్ కార్యక్రమాన్ని ప్రారంభించగా కార్యక్రమము స్పెషలాఫీసర్ నాగేందర్, ఎంపీటీసీ భూములు గౌడ్ తదితరులు పాల్గొన్నారు. గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేశారు. మహిళలకు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటుచేసి దరఖాస్తులకు తీసుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు ఏర్పాటు చేశారు.

నవతెలంగాణ-బెజ్జంకి

కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ఆరు గ్యారంటీల్లో పారదర్శకంగా పేదలకు న్యాయం జరగాలని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల ప్రభుత్వాన్ని కోరారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక బాలికల ప్రభుత్వోన్నత పాఠశాల అవరణంలో సర్పంచ్ మంజుల అధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రజాపాలన గ్రామ సభకు ప్రత్యేక అధికారి రాఘవ రెడ్డి,ఎంపీడీఓ దమ్మని రాము హజరై సీఎం రేవంత్‌రెడ్డి సందేశాన్ని ప్రజలకు వినిపించారు. ప్రజాపాలన దరఖాస్తులను పంపిణీ చేసి కార్యక్రమాన్ని సర్పంచ్ మంజుల ప్రారంభించారు. మండల పరిధిలోని లక్ష్మీపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ముక్కీస తిరుపతి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని తహసిల్దార్ శ్యామ్ ప్రారంభించారు. 130 దరఖాస్తుల స్వీకరణ కేంద్రాలు ఏర్పాటుచేసినట్టు ఎంపీడీఓ రాము తెలిపారు. పత్రాలు సమర్పించడంలో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. మండల పరిధిలోని బెజ్జంకి క్రాసింగ్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ టేకు తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించారు. ఉప సర్పంచ్ బండి వేణు యాదవ్,వార్డ్ సభ్యులు లింగాల శ్రీనివాస్, బాలయ్య,అయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ప్రనీత్ రెడ్డి, అనిల్,ఆరోగ్యం కేంద్రం సూపర్ వైజర్ సులోచన,ఎఎన్ఎం అనిత ఆశా కార్యకర్తలు భాగ్యలక్ష్మి,సౌమ్య,రజిత,రజిని,వెంకటవ్వ్మ, రేణుక,అంగన్వాడీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో ప్రజా పాలన తొలి రోజు 11,516 కుటుంబాలు 1233 దరఖాస్తులను ప్రజాపాలనలో వివిధ పథకాలకు నమోదు అయ్యాయి. 1 వార్డు 564 కుటుంబాలు 64 దరఖాస్తులు, 2 వార్డులో 616 కుటుంబాలు 135 దరఖాస్తులు ,3 వార్డు 552 కుటుంబాల గాను 38 దరఖాస్తులు వచ్చాయి. నాలుగో వార్డులో 549 కుటుంబాల గాను 42 దరఖాస్తులు వచ్చాయి. 5 వ వార్డులో527 కుటుంబాల గ్రామం 32 దరఖాస్తులు, వచ్చాయి. ఆరో వార్డులో 551 మంది కుటుంబాలు గాను 101 దరఖాస్తులు, 7 వార్డులో 576 కుటుంబాల గాను 61 దరఖాస్తులు, 8 వార్డు లో 611 కుటుంబాల గాను 38 దరఖాస్తులు తీసుకున్నారు. తొమ్మిదో వార్డులో 595 కుటుంబాల గాను 52 దరఖాస్తులు,10 వార్డులో 570 మంది కుటుంబాలను 42 దరఖాస్తులు,11 వార్డులో 549 కుటుంబాల గాను 48 దరఖాస్తులు,12 వార్డులో 588 మంది కుటుంబాలు గాను 59 దరఖాస్తులు తీసుకున్నట్లు అధికారులు తీసుకున్నారు. 13వ వార్డులో 566 కుటుంబాల గాను 90 మంది దరఖాస్తులు,14 వార్డులో 539 మంది కుటుంబాలు గాను 100 మంది దరఖాస్తులు, 15 వార్డులో 674 మంది కుటుంబాలు గాను 37 దరఖాస్తులు, 16 వార్డులో 597 కుటుంబాల గాను 51 దరఖాస్తులు, 17 వ వార్డులో 493 కుటుంబాల గాను 14 దరఖాస్తులు, 18 వార్డులో 591 కుటుంబాల గాను 50 మంది దరఖాస్తు లు, 19 వార్డులో 624 కుటుంబాల గాను 120 మంది దరఖాస్తు తీసుకున్నారు. 20వ వార్డులో 584 మంది కుటుంబాలు గాను 59 దరఖాస్తుల తీసుకున్నారు. మొత్తం 11,516 కుటుంబాల గాను 1233 మంది దరఖాస్తులు చేసుకున్నట్టు మున్సిపల్ కమిషనర్ విద్యాధర్ తెలిపారు.

నవ తెలంగాణ -దుబ్బాక

ఆరు గ్యారంటీల పథకాల అమలు కోసం ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని మండలంలోని హసన్ మీరాపూర్ గ్రామంలో స ర్పంచ్ ఎంటె లక్ష్మి, ఎంపీటీసీ చిర్ర లావణ్య యా దగిరి, ఏవో ప్రవీణ్ కుమార్,ఏపీఎం దాకయ్య ల తో కలిసి ఎంపీడీవో వేలేటి భాస్కర శర్మ గురు వారం ప్రారంభించారు. లబ్ధిదారులు ప్రజాపాల నను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

నవ తెలంగాణ -రాయపోల్

రాష్ట్ర ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారెంటీ పథకాలను ప్రజలకు అందించేందుకు గ్రామ సభలు నిర్వహించి ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఎంపీడీవో మున్నయ్య, తహసీల్దార్ దివ్య అన్నారు. గురువారం రాయపోల్ మండలంలోని ఎల్కల్, బేగంపేట, వడ్డేపల్లి, వీరారెడ్డిపల్లి గ్రామాలలో దరఖాస్తుల స్వీకరణ కోసం గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి బాబు నాయక్, ఐకెపి ఎపిఎం దుర్గాప్రసాద్, ఏపీవో రాములు, పంచాయతీ కార్యదర్శి రాధ, వివోఏ శోభ, ఫీల్డ్ అసిస్టెంట్ స్వామి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఈనెల 28 నుండి జనవరి 6 వరకు అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించామని మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి అన్నారు. గురువారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 13 ,14 వార్డుల్లో కౌన్సిలర్లు ఆస సులోచన స్వామి,ఆస యాదగిరితో కలిసి ప్రారంభించారు. పురపాలిక పరిధిలోని లచ్చపేట 10,11 వార్డుల్లో కౌన్సిలర్లు కూరపాటి బంగారయ్య,నందాల శ్రీజ శ్రీకాంత్, ధర్మాజీపేట 8 వ వార్డులో కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్ తో కలిసి కమిషనర్ గణేష్ రెడ్డి ప్రారంభించారు.అర్హులైన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సీఐ మున్నూరు కృష్ణ,మున్సిపల్ ఆర్ పీ లు, అంగన్వాడి టీచర్లు,బీఆర్ఎస్ నాయకులు10,11 వార్డుల కాంగ్రెస్ ఇన్చార్జి లు శ్రావణ్ కుమార్,పడాల వినయ్ కుమార్,అన్వర్ హుస్సేన్,అప్సర్ పలువురు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల కేంద్రంలో ప్రజా పరిపాలనలో భాగంగా 6 గ్యారెంటీల పథకాలు అమలు కోసం ఏర్పాటు చేసిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి దేవులపల్లి యాదగిరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని నేడు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తప్పెట శంకర్,గ్రామ శాఖ అధ్యక్షుడు అనారాజు నాగరాజు,చెలికాని యాదగిరి,దాసరి కిషన్,రాగుల కనకయ్య, ముస్త్యాల యాదగిరి,గొనేపల్లీ శివ,విక్రమ్ రెడ్డి,పాపిగారి లక్ష్మణ్,శంకరయ్య పాల్గొన్నారు















నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
శుక్రవారం | 29-12-2023 | www.navatelangana.com

ప్రజా పాలనకు అనూహ్య స్పందన

నవతెలంగాణ-నార్సింగి : మండల పరిధిలోని భీమ్ రావు పల్లి, శేరిపల్లి, శంకాపూర్, వల్లూరులో గురువారం నిర్వహించిన ప్రజా పాలనకు అనూమ్య స్పందన లభించింది. ఆయా గ్రామాలలో అధికారులు గ్రామసభలు నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పిస్తూ దరఖాస్తులను స్వీకరించారు. ప్రభుత్వ పథకాలు అందరికీ అందేలా, అందరూ సద్వినియోగ



పరుచుకోవాలని ఎంపీపీ సబిత, భీం రావు పల్లి సర్పంచ్ కాపు ఎల్లమ్మ శేరిపల్లి పల్లి గ్రామ సర్పంచ్ చెప్యాల మల్లేశంలు కోరారు. దరఖాస్తులను స్వీకరిస్తున్న తీరును చూసి అధికారులకు ఎంపీపీ సబిత రవీందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెదక్ స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, ఎమ్మార్వో కరీం, శేరిపల్లి సర్పంచ్ మల్లేశం, భీం రావు పల్లి సర్పంచ్ కాపు ఎల్లమ్మ, ఏ.ఓ యాదగిరి, ఏఈ పవన్, ఐకేపీ ఏ.పీ.ఎం అశోక్, ఐకెపి సీసీ శంకర్, సుల్తానా, నార్సింగి ఎస్సై అహ్మద్ మోహిఉద్దిన్ అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప పడిపూజలో ఎమ్మెల్యే



నవతెలంగాణ-బెజ్జంకి

మండల పరిధిలోని దాచారం గ్రామ అయ్యప్ప భక్త బృందం అధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప పడిపూజలో గురువారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అయ్యప్ప భక్త బృందం ఎమ్మెల్యే కవ్వంపల్లికి పార్టీ తలపాగ పెట్టి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని ఎమ్మెల్యే సందర్శించి నూతనంగా చేపట్టనున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. మండల నాయకుడు జెల్లా ప్రభాకర్ కవ్వంపల్లిని శాలువ కప్పి సన్మానించారు. మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి, రెండో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కత్రావుల శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణీ పోచయ్య, మహిళా మండల అధ్యక్షురాలు కనగండ్ల జ్యోతి, నాయకులు పులి కృష్ణ, శానగొండ శ్రవణ్, ఐలేని శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, చెప్యాల శ్రీనివాస్,మానాల రవి,రంగోని రాజు, కత్తి రమేశ్, వడ్లకొండ శ్యామ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ప్రత్యేక కౌంటర్లతో దరఖాస్తులు స్వీకరణ



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండలంలోని ఉదయం చిట్కుల్, అజ్జమర్రిలో మధ్యాహ్నం గంగారం, భద్రియ్య తాండ గ్రామపంచాయతీలలో గ్రామసభలు నిర్వహించి ఆరు గ్యారంటీలకు సంబంధించిన దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన అభయ హస్తం గ్యారంటీలో దరఖాస్తులను టీం లీడర్లు తహసీల్దార్ ముసాదిక్, ఎంపీడీవో శశిప్రభ, టీం లీడర్లు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి దరఖాస్తులను తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ వెంకటేశ్వర్లు, సర్పంచులు గోపాల్ రెడ్డి, పరశరాంరెడ్డి, మమతా బాబు, నాయకులు మధుసూదన్ రెడ్డి, విట్టల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, అంగన్ వాడీ టీచర్లు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు రావడం బాధ్యత పెంచింది

నవ తెలంగాణ-టేక్మాల్



అంబేద్కర్ సేవ రత్న అవార్డు రావడం సమాజ సేవ చేయడంలో తన బాధ్యత మరింత పెరిగిం దని అవార్డు గ్రహీత గంధం పోలు అన్నారు. గురువారం హైదరాబాదులోని త్యాగరాయ గాన సభలో "ఇందిరా ఆర్ట్ ఫౌండేషన్ జాతీయ సాహితీ కళాసేవ ప్రతిభా పురస్కారాలు 2023 సంవత్సరానికి, త్యాగరాయ గాన సభలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవారత్న పురస్కారయ గురువారం డాక్టర్ ఇందిరా చేతుల మీదుగా అవార్డు తీసుకున్నారు. విద్యపై అవగాహన కల్పించడంతోపాటు అంబేద్కర్ విగ్రహాలను ఏర్పాటు చేయడంతో ఇందిరా ఫౌండేషన్ వారు ఈ అవార్డు ఇవ్వండ గర్వంగా ఉందన్నారు.

తొట్టెల కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీటీసీ

నవతెలంగాణ-నార్సింగి



వల్లూరు గ్రామ మాజీ సర్పంచ్ నర్సింలు తన మనుమని తొట్టెల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కృష్ణ రెడ్డి పాల్గొని చిన్నారికి తన దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ టెలికాం బోర్డు మెంబర్, న్యాయవాది అంచనూరి రాజేష్, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ వాహిద్, నాయకులు ప్రవీణ్, రాములు, శేఖర్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం















నవతెలంగాణ-మద్దూరు

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మద్దూరు దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో జడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి శ్రీనివాస్ గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెట్క్యారి కమలాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ జనార్దన్ రెడ్డి, ఎంపిటిసి ఇర్రి రాజేశ్వర్ రెడ్డి పి ఎస్ ఎస్ వైస్ చైర్మన్ కామిడీ జీవన్ రెడ్డి మండల ఇంచార్జ్ ఇట్టబోయిన కనక చంద్రం,గ్రామ శాఖ అధ్యక్షులు ఎఫ్ఎం షౌకత్ అలీ, కనకరాములు మాజీ సర్పంచులు, సీతారామరాజు, రేణుక నర్సింలు, సందిటి లక్ష్మి, లింగాపూర్ ఉప సర్పంచ్ జెల్లా స్వరూప శ్రీనివాస్ని ఎండి పసి అహ్మద్, మహేష్,సాగర్, గణేష్, బాలరాజు, రమేష్ పాల్గొన్నారు

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి గ్రామంలోని కొత్త కాలనీలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ అధ్యక్షుడు గిరవేణి స్వామి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బద్దం రాజిరెడ్డి జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పార్టీ ఆవిర్భవించి 138 సంవత్సరాలు గడిచిన సందర్భంగా పార్టీ చేసిన ఎన్నో కార్యక్రమాలను గుర్తు చేసుకున్నారు. పేద ప్రజలకు ఇల్లు, దళిత గిరిజనులకు పోడు భూములు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ వంటి ఎన్నో పథకాలు కాంగ్రెస్ ప్రవేశపెట్టిందని తెలియజేశారు. పేదల పక్షాన కాంగ్రెస్ ఎప్పుడూ ఉంటుందని, రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్ అన్న ఆధ్వర్యంలో హుస్నాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతుందని ఆకాంక్షించారు. అలాగే రాబోవు ఎంపీ ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చందు, బిక్షపతి, బైరి చినరాజయ్య, రమేష్, మద్దెల సతీష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందే విధంగా కృషి చేయాలని దుబ్బాక నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని లింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ప్రజాపాలనలో కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొని ప్రజలకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, సర్పంచ్ బిక్కనూరి రజిత శ్రీశైలం యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అక్కం స్వామి, కిసాన్ సేల్ అధ్యక్షుడు శ్రీనకర్ రెడ్డి,టీపీసీసీ ఫిష ర్మెన్ రేపాక తిరుపతి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-అక్కన్నపేట

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మల్లంపల్లి గ్రామంలో పార్టీ జెండాను గురువారం ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఆరు హామీల పథకాలను గ్రామంలో ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మేక రమేష్, మాజీ సర్పంచ్ గుల్ల బిక్షపతి, పెద్ద తండా కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోతు రాంబాబు నాయక్, భాస్కర్ నాయక్, గొర్ల సారయ్య, చిన్న గిరిమల కొమురయ్య, వేముల చంద్రయ్య, అజయ్, గిరి, మల్లరాజు, వెంకన్న, సంపత్ టేకుల తండా మొండయ్య గౌడ్, యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ వర్గల్

పేదల సంక్షేమం కాంగ్రెస్ సర్కార్‌తోనే సాధ్యపడుతుందని నియోజకవర్గ ప్రచార కమిటీ చైర్మన్ నిమ్మ రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మల్లారెడ్డిపల్లిలో కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యూత్ కాంగ్రెస్ నేత అనీల్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వర్గల్ ఉప సర్పంచ్ రమేష్ ముదిరాజ్, నాయకులు యాదగిరి, పిట్ల రాజు, మల్లారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహబూబ్, అజీజ్, సల్మాన్, కృష్ణ, నందకుమార్, మధుసూదన్ రెడ్డి, మహేష్, వెంకటేష్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గురువారం నారాయణరావుపేట మండల కేంద్రంలో సిద్ధిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరికృష్ణ పార్టీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర ఫిషర్మెన్ సెక్రెటరీ గౌటి బాబేష్, శ్రీనివాస్, పండరీగౌడ్, పర్శరములు, కరుణాకర్, కనకయ్య సాయి, ప్రశాంత్, నరేష్, మల్లారెడ్డి, నర్సింహారెడ్డి, గోపికృష్ణ అంజిరెడ్డి, కాలీమొద్దీన్, మహిపాల్‌రెడ్డి, రాజబహదూర్, యాదగిరి, వాహబ్, మున్నా, ఇమ్రాన్, ఖాజా పాషా, వంశీ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల కాంగ్రెస్ పార్టీ అనుబంధ కమిటీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రోహిత్ రావు

నవతెలంగాణ-నిజాంపేట



మండల కేంద్రంలోని రేణుక ఫంక్షన్ హాల్‌లో జరిగిన రయిలాపూర్ గ్రామానికి చెందిన నర్సా గౌడ్ కూతురి వివాహ కార్యక్రమానికి హాజరైన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు వధూవరులను ఆశీర్వదించారు. నార్లాపూర్ గ్రామానికి చెందిన అనూష అనే మహిళ తన సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఫోన్ ద్వారా పై అధికారులతో మాట్లాడి మహిళకు తగిన న్యాయం చేయాలని ఆదేశించారు. అనంతరం నందిగామ గ్రామంలో ప్రజాపాలన కార్యక్రమంలో పాల్గొని అధికారులను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గోవిందు, ఇరిగేషన్ ఏఈ బిక్షపతి, నందిగామ గ్రామ కార్యదర్శి హరీఫ్ హుస్సేన్, పీసీసీ సభ్యులు సుప్రభాతా రావు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు పల్లె రామచంద్ర గౌడ్, నిజాంపేట మండల అధ్యక్షులు మారుతి, ఆకుల బాలయ్య, రాంపూర్ లక్ష్మణ్ గౌడ్, బజార్ మహేష్ గౌడ్, భూమా గౌడ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా సమావేశానికి తరలిన బీజేపీ శ్రేణులు



నవతెలంగాణ-పెద్ద శంకరంపేట

రంగారెడ్డి జిల్లాలోని శ్లోక కన్వెన్షన్ హాల్లో నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర స్థాయి సమావేశానికి పెద్ద శంకరంపేట బీజేపీ మండల అధ్యక్షులు కోణం విట్టల్ గురువారం తరలి వెళ్లారు. లోకసభ ఎన్నికలకు కార్యకర్తలు నాయకులు సిద్ధంగా ఉండాలని. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సూచించినట్లు ఆయన వివరించారు. ఈ సమావేశంలో సంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నరేందర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ రవి గౌడ్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు.